GARUDA TELUGU
RNI : APTEL/2021/80255
గరుడ ధాత్రి
GARUDA DHATRI DAILY
తెలుగు దిన పత్రిక
పబ్లిషర్ తిరుపతి
సంపుటి :05 సంచిక : 278 పేజీలు :08
గురువారం అక్టోబర్ 16 2025



# నవంబర్ నుంచి క్షేత్రస్థాయిలో పర్యటిస్తా



### -ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నామన్న చంద్రబాబు -పాలనలో సుస్థిర విధానాలను అమలు చేస్తామని వెల్లడి

### -ఆర్టీజీఎస్, ప్రభుత్వ సేవల్లో సంతృప్త స్థాయిపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలు, కార్యక్రమాల అమలు తీరును తెలుసుకునేందుకు నవంబరు నెల నుంచి క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రతీ పౌరుడికీ సంక్షేమ ఫలాలు ఎలా అందుతున్నాయో పరిశీలిస్తానని సీఎం అన్నారు. బుధవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో ప్రభుత్వ సేవల్లో సంతృప్త స్థాయి సహా రియల్ టైమ్ గవర్నెన్స్ పనితీరుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నామని, పాలనలో సుస్థిర విధానాలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతనెల 22వ తేదీ నుంచి నిర్వహిస్తున్న సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రజలకు కలిగిన ప్రయోజనాలు, లబ్ధి తదితర అంశాలపై ప్రజల నుంచి సేకరించిన ఫీడ్‌బ్యాక్ వివరాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. నిత్యావసరాలు, ఇతర ఉత్పత్తులపై పన్నులు తగ్గిన అంశంపై గిరిజన ప్రాంతాల్లో మరింత అవగాహన కల్పించాలని సూచించారు. దీపావళి పండుగ తర్వాత కూడా సూపర్ జీఎస్టీ ద్వారా పన్నుల తగ్గింపు, తద్వారా ధరలు తగ్గిన అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణల వల్ల కలిగే లబ్ధిని స్లైడ్స్ ద్వారా సినిమా థియేటర్లలో ప్రదర్శించాలని ముఖ్యమంత్రి సూచించారు.

వన్ గవర్నమెంట్ – వన్ సిటిజన్ విధానంతో ప్రభుత్వ సేవలు

వివిధ శాఖలు అందించే ప్రభుత్వ సేవలపై టెక్నాలజీ డేటా ఆడిటింగ్ ద్వారా సంతృప్తస్థాయిని అంచనా వేస్తామని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలకు అధికారులు ఇచ్చే సమాచారానికి పొంతన ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు. సామాన్యుడికి మెరుగైన సేవలు అందించటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. వన్ గవర్నమెంట్ వన్ సిటిజన్ అన్న విధానంతో సమర్ధవంతంగా ప్రజలకు సేవలందిస్తామని అన్నారు.

దీనిపై నవంబరు మొదటి వారంలో మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్ల పనితీరును మదింపు చేస్తామని సీఎం అన్నారు. ఇన్సిడెంట్ మేనేజ్‌మెంట్ సిస్టం ద్వారా వేర్వేరు ఘటనల్ని సమన్వయంతో పర్యవేక్షించటంతో పాటు త్వరితగతిన బాధితులకు స్వాంతన కలిగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఈ అంశాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ చలానాల పేరిట వాహనదారులను ఇబ్బందులు పెట్టవద్దని ముఖ్యమంత్రి సూచించారు.

సాంకేతికతతోనే రాజకీయ కుట్రలు బట్టబయలు

రాష్ట్రంలోని కొన్ని అంశాలను రాజకీయంగా ఉపయోగించుకుని నేరాలు చేసేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని, ఈ తరహా వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలలు నిర్మిస్తుంటే ప్రైవేటు పరం చేస్తున్నారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆక్షేపించారు. పీపీపీ ద్వారా వచ్చే మెడికల్ కాలేజీల్లో పేద విద్యార్ధులకు అదనంగా మరిన్ని సీట్లు అందుబాటులోకి రావటంతో పాటు పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం కూడా లభిస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెంచేందుకు కూడా కొందరు కుట్రలు చేశారని సకాలంలో సాంకేతికత వినియోగించి వారి బండారం బయట పెట్టామన్నారు. ఇప్పుడు నకిలీ మద్యం తయారు చేసి తిరిగి ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమీక్షకు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి, ఐటీ, ఆర్టీజీఎస్, ఎక్సైజ్, భూగర్భ జల వనరుల శాఖ అధికారులు హాజరయ్యారు.

## ర్యాలీకి విజయ్ ఆలస్యంగా రావడమే తొక్కిసలాటకు ప్రధాన కారణం

సినీ నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్ ప్రచార సభలో తొక్కిసలాట ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అసెంబ్లీ వేదికగా స్పందించారు. ఈ ఘటనపై తాజాగా ఆ రాష్ట్ర అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ, ర్యాలీకి విజయ్ ఆలస్యంగా రావడమే తొక్కిసలాటకు ప్రధాన కారణమని అన్నారు. ఈ దుర్ఘటన యావత్ రాష్ట్రాన్ని కలిచివేసిందని స్టాలిన్ పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన సానుభూతి తెలిపారు.టీవీకే పార్టీ షెడ్యూల్ తప్పిదాలే ఈ ఘటనకు కారణమని స్టాలిన్ అన్నారు. విజయ్ ర్యాలీకి మధ్యాహ్నం వస్తారని పార్టీ ప్రకటించిందని, దీంతో ఎక్కువ సంఖ్యలో అభిమానులు తరలివచ్చారని, కానీ ఆయన రాత్రి ఏడు గంటలకు వచ్చారని స్టాలిన్ గుర్తు చేశారు. ప్రచార వాహనం జనంలోకి వెళుతుండగా గందరగోళం నెలకొందని, ఈ సమయంలో జరిగిన తొక్కిసలాటలో పలువురు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్రచార సభ సందర్భంగా టీవీకే పలు తప్పిదాలు చేసిందని ఆయన అభిప్రాయపడ్డారు. విజయ్ ఆలస్యంగా రావడంతో పాటు కొందరు జనరేటర్ ఉన్న గదిలోకి ప్రవేశించి దానిని నిలిపివేశారని అన్నారు. తాగునీటితో సహా సరైన ప్రాథమిక సౌకర్యాలు కల్పించడంలో టీవీకే విఫలమైందని ఆరోపించారు. గాయపడిన వారికి సహాయం చేసేందుకు సిబ్బంది ప్రయత్నించగా టీవీకే కార్యకర్తలు రెండు అంబులెన్సులపై దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.దాడులకు సంబంధించి ఇప్పటికే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు చెప్పారు. తొక్కిసలాట ఘటనకు సంబంధించిన దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని సుప్రీంకోర్టు ఆదేశించిందని స్టాలిన్ గుర్తు చేశారు. అసలు, విజయ్ ప్రచార ర్యాలీకి అనుమతులు ఎలా ఇచ్చారని ప్రతిపక్షాలు సభలో నిలదీశాయి



## 2026లో వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షంలోకి పంపిస్తాం

### 2040లో భారతీయ వ్యోమగామి చంద్రుడిపై అడుగు పెడతారు: ఇస్రో చీఫ్ నారాయణన్

### -అంతరిక్ష రంగ అభివృద్ధికి అనేక ప్రాజెక్టులు చేపట్టినట్లు వెల్లడి

### -దేశంలో ఇప్పుడు 300 కంటే ఎక్కువ స్టార్టప్‌లు పని చేస్తున్నాయన్న ఇస్రో చీఫ్



వికసిత భారత్‌కు సూచికగా 2040లో భారతీయ వ్యోమగామి చంద్రుడిపై అడుగు పెట్టనున్నారని ఇస్రో ఛీఫ్ నారాయణన్ పేర్కొన్నారు. అంతరిక్ష రంగ అభివృద్ధికి ప్రస్తుతం అనేక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.వాటిలో 80 వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్ల తయారీ, 2026లో వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షంలోకి పంపడం, 2035 నాటికి జాతీయ అంతరిక్ష కేంద్రం, చంద్రుడిపై అధ్యయనానికి వీనస్ ఆర్బిటర్ మిషన్ ఏర్పాటు వంటి లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు తెలిపారు.2027లో చేపట్టబోయే మానవసహిత గగనయాత్ర మిషన్ ప్రణాళికాబద్ధంగా సాగుతోందని వెల్లడించారు. 2040 నాటికి తొలి మానవసహిత చంద్రయాత్ర చేపట్టాలని ప్రధాన మంత్రి నిర్దేశించారని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఈ అంతరిక్ష యాత్ర కీలకమని ఆయన అన్నారు.కొన్నేళ్ల క్రితం అంతరిక్ష రంగంలో రెండు లేదా మూడు స్టార్టప్‌లు మాత్రమే ఉండేవని, ప్రస్తుతం ఉపగ్రహ తయారీ, ప్రయోగ సేవలు, అంతరిక్ష ఆధారిత డేటా విశ్లేషణపై అధ్యయనం కోసం 300 కంటే ఎక్కువ స్టార్టప్‌లు పనిచేస్తున్నాయని ఇస్రో చీఫ్ వెల్లడించారు. వ్యవసాయం మొదలు వాహన పర్యవేక్షణ వరకు ఉపగ్రహ ఆధారిత అనువర్తనాల అధ్యయనానికి ఈ ప్రయోగాలు ఉపయోగపడుతున్నాయని తెలిపారు.

## విశాఖకు గూగుల్.. లక్షకు పైగా ఉద్యోగాలు



ఒకప్పుడు మైక్రోసాఫ్ట్ రాకతో హైదరాబాద్ స్వరూపమే మారిపోయినట్లు, ఇప్పుడు టెక్ దిగ్గజం గూగుల్ పెట్టుబడులతో విశాఖపట్నం రూపురేఖలు పూర్తిగా మారబోతున్నాయని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. గూగుల్ రాకతో విశాఖలో లక్షకు పైగా ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని, రాష్ట్రాభివృద్ధిలో ఇదొక కీలక మైలురాయి కానుందని ఆయన తెలిపారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లోకేశ్ ఈ మేరకు వివరించారు.విశాఖకు కేవలం గూగుల్ డేటా సెంటర్ మాత్రమే కాకుండా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో పనిచేసే అనేక అనుబంధ కంపెనీలు కూడా తరలివస్తున్నాయని మంత్రి వివరించారు. ఈ భారీ పెట్టుబడి వెనుక సుదీర్ఘ కృషి ఉందని, 2024 సెప్టెంబర్‌లో గూగుల్ ప్రతినిధులతో తొలి సమావేశం జరిగిందని గుర్తుచేశారు. ఆ తర్వాత తాను అమెరికా వెళ్లి గూగుల్ క్లౌడ్ యాజమాన్యంతో చర్చలు జరిపానని, నవంబర్‌లో ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిశారని తెలిపారు. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం పలుమార్లు చర్చించిన తర్వాతే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు.తమ ప్రభుత్వ విధానం 'ఒకే రాష్ట్రం – ఒకే రాజధాని – అభివృద్ధి వికేంద్రీకరణ' అని లోకేశ్ పునరుద్ఘాటించారు. అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా అనంతపురం, కర్నూలులో పంప్డ్ స్టోరేజ్, సిమెంట్ పరిశ్రమలు, కడప, చిత్తూరు జిల్లాల్లో ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రాలు, శ్రీసిటీలో బ్లూస్టార్, డైకెన్ వంటి సంస్థల విస్తరణ, ప్రకాశంలో రిలయన్స్ పెట్టుబడులు, గోదావరి జిల్లాల్లో ఆక్వా రంగం అభివృద్ధి వంటి ప్రణాళికలను వివరించారు.తాము ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని, ఒక్క ఐటీ రంగంలోనే 5 లక్షల ఉద్యోగాలు తీసుకురావడాన్ని ఒక ఛాలెంజ్‌గా స్వీకరించామని లోకేశ్ అన్నారు. "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ అగ్రస్థానంలో ఉంది. మేము కేవలం ఎంవోయూలపై సంతకాలకే పరిమితం కాము, వాటిని ఆచరణలో చేసి చూపిస్తాం. కేంద్రంలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు కలిసి పనిచేస్తుండటంతో ఏపీలో డబుల్ ఇంజిన్ కాదు, 'డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్' వేగంతో అభివృద్ధి పరుగులు పెడుతోంది" అని ఆయన వ్యాఖ్యానించారు.

# కోట పట్టణంలోని రైతు భరోసా కేంద్రంలో రైతులకు యూరియా పంపిణీ కార్డులు పంపిణీ

## -రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

కోట అక్టోబర్ 15 (గరుడ ధాత్రి న్యూస్) మండల కేంద్రమైన కోటలోని రైతు భరోసా కేంద్రం వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులు రైతులకు బుధవారం యూరియా పంపిణీ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులైన జలీల్ అహ్మద్, వాకాడు ఏఎంసీ చైర్ పర్సన్ ప్రమీల మాట్లాడుతూరైతులకు యూరియా అందించడంలో ప్రస్తుతతెలుగుదేశంపార్టీవిఫలమైందని వైసీపీ వాళ్లు చెప్పడం అబద్ధాల ప్రచారమని వాటిని ఎట్టిపరిస్థితుల్లోనూనమ్మవద్దని రైతులకుహితవుపలికారు.ఎకరానికి మూడు బస్తాలు చొప్పునరైతులుఅందించేందుకుప్రభుత్వంసిద్ధంగాఉంద నిఇది రైతు ప్రభుత్వం అని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు రైతుల కోసంఎన్నోపథకాలుఅందిస్తున్నారని వారు ఎప్పుడు రైతులకు అండగా ఉంటారని తెలిపారు.మూడుమండలాల్లో యూరియా స్టాక్ వివరాలు వుంది అని ఏఎంసీ చైర్ పర్సన్ ప్రమీల తెలిపారురైతులు ఎలాంటి ఇబ్బంది పడకుండా అండగా ఉండేందుకే కూటమి ప్రభుత్వం ఉందని,మా ప్రియతమ నేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రినారాచంద్రబాబునాయుడు, ప్రజా నాయకుడు గూడూరు శాసనసభ్యులు డా!! పాశిం సునీల్ కుమార్ రైతుల కోసం అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని ఆమె చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా



రైతు కార్యదర్శి నెల్లూరు మోహన్ రెడ్డి,వెంకన్నపాలెం సర్పంచ్ కోకర్ల మధు యాదవ్, ఎంపీటీసీ సభ్యులు శంషుద్దీన్, దార సురేష్, మండల రైతు అధ్యక్షులు మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి, పాదర్తి కోటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి కోటేశ్వరరావు, చెంగల్ రావు, అక్బర్ బాషా, రైతులుతదితరులుపాల్గొన్నారు.

# అంగన్వాడీని పరిశీలించిన ప్రత్యేక అధికారుల బృందం





: కార్వేటినగరం (గరుడ దాద్రి):

కార్వేటినగరం మండలం, ఎం ఎం విలాసం పంచాయతీ,ఎన్ ఆర్ కండ్రిగ లోని అంగన్వాడి పాఠశాలను ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక అధికారి నీతి అయోగ్ డైరెక్టర్ ఎం డి జుబైర్ అలీ హష్మి, ప్రాజెక్ట్ డైరెక్టర్ డి వెంకటేశ్వరి, అంగన్వాడి కార్యకర్తలను అడిగి లబ్ధిదారుల వివరాలను పోషణ స్థితి పెరుగుదల పర్యవేక్షణ మొదలగు అంశాలను సంబంధించిన వివరాలను సేకరించారు, లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి అంగన్వాడి ద్వారా పొందే సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోషణ వాటికను, పాఠశాలలను రికార్డులను పరిశీలించి సిడిపిఓ శోభారాణి మరియు సూపర్వైజర్లు:- రోజారమణి, శకుంతల ను అభినందించారు .

# మెరుగైన వైద్య సేవలు పొందండి

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నినాదం**

**మాజీ దేశం పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి**

రామకుప్పం అక్టోబరు 15 గరుడదాత్రి న్యూస్

ప్రతి ఒక్కరూ నాణ్యమైన ఆరోగ్య వైద్య సేవలు పొందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నినాదంగా పేర్కొన్నట్లురామకుప్పం మండలం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి తెలిపారు బుధవారం బిరుగండ్లపల్లి గ్రామంలో ఉచిత రక్త పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన ఉచిత రక్త పరీక్ష శిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో భాగంగా 30 సంవత్సరాల పైబడిన వారికి దాదాపు 40 ఎనిమిది రకాల రక్తపరీక్షలు కొరకు రక్తం శాంపిల్ తీసుకోవడం జరిగినది . రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదేశానుసారం జరిగినది దీనిలో ముఖ్యంగా మధుమేహం పరీక్షలు మరియు లివర్ ప్రొఫైల్ మరియు కిడ్నీ ప్రొఫైల్ కొలెస్ట్రాల్ సి బి సి మరియు పూర్తి రక్త పరీక్షలు చేసి ఫలితము ఇవ్వడం జరుగుతుంది. దీనిని ఎలక్ట్రానిక్ మెడికల్ హెల్త్ ప్రొఫైల్ గా తయారుచేసి ప్రజలకు హెల్త్ ప్రొఫైల్ ని ఆన్లైన్లో పెట్టడం జరుగుతుంది తద్వారా ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే ముందుగా పసిగట్టి తగు చికిత్సలు మరియు సూచనలు ఇస్తారన్నారు ఈ కార్యక్రమం ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు ప్రజలు పరగడుపున ఈ పరీక్షలు చేసుకోవాలని తెలియపరిచారు అదే విధంగా ఈరోజు



దాదాపు 65 మందికి రక్త పరీక్షలు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బిరుగండ్లపల్లి గడ్డపల్లి గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నేతలు ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఉన్నత లక్ష్యాలను చేరడానికి కష్టపడి విద్యను అభ్యసించాలి:

కార్వేటినగరం (గరుడ దాద్రి): కార్వేటినగరంలో ఉన్న ఎస్ఎల్ఎన్ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఎస్ ఐ ఎన్ రమేష్ నాయక్ పాల్గొన్నారు. వీరు విద్యార్థులను ఉద్దేశించి సామాజిక మాధ్యమాలైన ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్ తదితర వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలని అన్నారు. ఉన్నత లక్ష్యాలను చేరడానికి కష్టపడి విద్యను అభ్యసించాలని సూచించారు. అలాగే పిల్లలకు మైనర్ డ్రైవింగ్ యొక్క నష్టాలను వివరించారు, పోక్సో చట్టం గురించి



చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గోవిందస్వామి, కళాశాల డైరెక్టర్ ఏ దిలీప్ కుమార్ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలని, క్రమశిక్షణతోనే ఉన్నత విద్యా లక్ష్యాలు నెరవేర్చుకోవచ్చని అన్నారు. కళాశాల డైరెక్టర్లు ధనంజయ రెడ్డి, వెంకటేష్ పురుషోత్తం, కళాశాల ప్రిన్సిపాల్ కిషోర్ ,వైస్ ప్రిన్సిపాల్ దుర్గాభవాని, లెక్చరర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# కె ఈ సి లో డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతి వేడుకలు.

కుప్పం, అక్టోబర్ 15(గరుడ ధాత్రి న్యూస్):కుప్పం ఇంజినీరింగ్ కాలేజీలో బుధవారం మిసైల్ మాన్, భారత మాజీ రాష్ట్రపతి, ప్రజల ప్రియ నాయకుడు డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాలేజ్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. బి.సి. నాగరాజ్, ప్రిన్సిపాల్ డా. ఎస్. సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా. ఎస్. భాస్కరన్, ప్రోగ్రామ్ ఆఫీసర్ జె. మాధవన,గంగాధర్, వివిధ విభాగాల విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థులు డా. కలాం జీవితంలోనుంచి ప్రేరణ తీసుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు.

# శాంతిపురం ఐటిఐ కళాశాలలో ఆత్మ నిర్భర్ భారత్.

కుప్పం,అక్టోబర్ 15 (గరుడ ధాత్రి న్యూస్): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు, ఆత్మ నిర్భర్భారత్ అభియాన్ లో భాగంగా బుధవారం శాంతిపురం మండలం తుమ్మిసి గ్రామం ఐటిఐ కళాశాలలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం బిజెపి మండల అధ్యక్షుడు గజేంద్ర ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా బిజెపి పార్టీ కుప్పం ఇన్చార్జి తులసినాథ్, కళాశాల ప్రి ప్రిన్సిపాల్ శేషారెడ్డి మరియు పూర్వ ప్రిన్సిపల్ బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కాశీనాథ్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పార్థసారథి , ఉపాధ్యక్షుడు కుమార్ ,వీర రాఘవ రెడ్డి ,రమేష్ ,ఎస్సీ మోర్చా అధ్యక్షుడు వెంకటేష్ ,నగేష్ ,నోబెల్ స్కూల్ కస్పాండెంట్ సురేష్ , పాల్గొనడం జరిగింది .కార్యక్రమంలో కళాశాల యొక్క విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశం భారతదేశ అభివృద్ధి చెందాలంటే స్వదేశీ వస్తువులను ప్రోత్సహించడం అని వక్తలు పేర్కొన్నారు.



# రెస్కో డైరెక్టర్ మనోహర్‌కి ఘన సన్మానం

రామకుప్పం అక్టోబర్ 15 న్యూస్ గరుడ దాత్రి న్యూస్

కుప్పం రెస్కో డైరెక్టర్గా రామ్ కుప్పం మండలం నేనియాల గ్రామానికి చెందిన మనోహర్ ఎన్నికపై ఆ పార్టీ నేతలు బుధవారం ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి మనోహర్ ఎనలేని కృషి చేశాడని ఆయన కృషిని



తెలుగుదేశం పార్టీ గుర్తించి రెస్కో డైరెక్టర్గా పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకి అభివృద్ధికి మనోహర్ తీవ్ర కృషి చేస్తూ అనేక కష్టాలను ఎదుర్కొన్నట్లు చెప్పారు ఇందుకు గుర్తింపుగా రెస్కో డైరెక్టర్గా ఎన్నికైనట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రామకృష్ణప్ప పట్ట నారాయణ చారి ఎంపీపీ సులోచన గుర్రప్ప మాజీ ఎంపీటీసీ నాగభూషణ్ మైనార్టీ నేత నియాజ్ భాషా తదితరులు పాల్గొన్నారు

# కషాదీఖానా అభివృద్ధికి కృషి చేయాలి.

## - ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్.



కుప్పం,అక్టోబర్ 15 (గరుడ ధాత్రి న్యూస్): కుప్పంలోని షాదీ ఖానా అభివృద్ధికి నూతన పాలకమండలి కృషి చేయాలని ప్రభుత్వ విప్, కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కోరారు. ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ ప్రతిపాదనల మేరకు కుప్పం షాదీఖానా చైర్మన్గా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సీనియర్ నేత సర్దార్ భాషా తో పాటు సభ్యులుగా మరో నలుగురిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

సభ్యులుగా అబ్దుల్ గఫార్, ఫరుక్, మహదార్, సహనజ్, ఉర్దూ అకాడమీడైరెక్టర్ కొనసాగుతారు. కన్వీనర్ గా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఉంటారు. నూతనంగా నియమితులైన కుప్పం షాదీఖానా చైర్మన్ సర్దార్ భాష మరియు కమిటీ సభ్యులను ఎమ్మెల్సీ శ్రీకాంత్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ సర్దార్ భాష మాట్లాడుతూ,తనపై నమ్మకముతో పదవి అప్పగించిన సీఎం చంద్రబాబు నాయుడు, ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టిసి వైస్ చైర్మన్ మునిరత్నం, పి కే యం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు అజ్మతుల్లా, అన్సర్ భాష, నబీ ఉల్లా, గణి ఉ ల్లా,ఖాసీం జాలు. జమీర్ ఉమెర్, ముజీబ్,జావిద్, రియాజ్ ఇస్మాయిల్, అల్లా భగష్, ఇర్ఫాన్, బళ్లా జమీర్, ఖాదర్, సాగీర్, ఆదిల్, నిస్సార్,ఉబేద్ తదితరులు పాల్గొన్నారు.

# మరింత బాధ్యతతో పని చేయాలి

## -ఆసుపత్రికి అవార్డు రావడం పై సూపరింటెండెంట్ ను అభినందించిన ఎమ్మెల్యే

పలమనేరు, అక్టోబర్, 15 ( గరుడ ధాత్రి న్యూస్ ):

పలమనేరు ఏరియా ఆసుపత్రిలో వైద్య సిబ్బంది మరింత బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందని పలమనేరు శాసనసభ్యులు అమరనాథరెడ్డి అభిప్రాయపడ్డారు. స్థానిక ఆసుపత్రిలో స్వచ్ఛత మరియు అందుతున్న సేవలకు గాను జిల్లా స్థాయి స్వచ్ఛత అవార్డు లభించింది. దీంతో ఆసుపత్రి సూపరిమింటెండెంట్ మమతా రాణి మరియు



అభివృద్ధి కమిటీ సభ్యులు నాగరాజు, సుధాకర్ లు ఎమ్మెల్యేను బుధవారం ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని అభినందించారు. అవార్డులు మనపై మరింత బాధ్యతను పెంచుతాయని కాబట్టి సేవా దృక్పథంతో ఆసుపత్రిలో మెరుగైన సేవలందించి భవిష్యత్తులో మరిన్ని అవార్డులు వచ్చేందుకు కృషి చేయాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు మరియు సిబ్బంది ఉన్నారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన రెస్కో డైరెక్టర్

పలమనేరు, అక్టోబర్, 15( గరుడ ధాత్రి న్యూస్ ) : పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డిని కుప్పం విద్యుత్ సహకార సంస్థ (రెస్కో) డైరెక్టర్ గా నియమితులైన చంద్రశేఖర్ రెడ్డి మరియు వీ.కోట నాయకులతో కలిసి బుధవారం సన్మానించారు. వీ.కోట మండలం చింతల ఎల్లాగరం గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డిని రెస్కో డైరెక్టర్ గా ప్రభుత్వం నియమించింది. దీంతో పదవి రావడానికి



దోహదం చేసిన స్థానిక ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. గతంలోనూ చంద్రశేఖర్ రెడ్డి రెస్కో డైరెక్టర్గా పనిచేసిన అనుభవం ఉండడంతో రైతుల సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు సూచించారు. అదేవిధంగా ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీ.కోట మండల నాయకులు రామచంద్ర నాయుడు, రంగనాథ్, రాంబాబు, సోమశేఖర్, సతీష్, లక్ష్మణ్,మురుగేష్, జనార్ధన్, కేశవ్ తదితరులున్నారు.

# రోడ్డు ప్రమాదంలో వాలంటీర్ మృతి

పలమనేరు, అక్టోబర్, 15 ( గరుడ ధాత్రి న్యూస్ ) : కర్ణాటక రాష్ట్రం ములబాగల్ వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పలమనేరు మున్సిపాలిటీ నీళ్లకుంట గ్రామానికి చెందిన సంతోష్ (35) మృతి చెందాడు. బెంగుళూరు నుంచి ఆయన ఇంటికి బైకు మీద వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ములబాగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు బెంగుళూరు లో డెలివరీ బాయ్ గా పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో 19వ వార్డు వాలంటీర్‌గా పని చేశాడు.



# 8 రూ.కోసం నవంబర్‌లో ఉద్యమం.

## గుజ్జు యజమానులంటే ప్రభుత్వానికి భయమెందుకో.-మామిడి రైతుల ఆక్రందన సభలో వక్తలు....

బంగారుపాలెం అక్టోబర్ 15 (గరుడ దాత్రి న్యూస్ ) మామాడి రైతులకు ప్రభుత్వ నిర్ణయం మేరకు గుజ్జు యజమానులనుండి అందాల్సిన బకాయిలు కిలోకు ?8 చొప్పున ? 370 కోట్ల రూపాయలు చెల్లించే వరకు ఉద్యమం కొనసాగించాల్సిందేనని పలువురు నేతలు స్పష్టం చేశారు. బుధవారం బంగారు పాళ్యం,లో మామిడి రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆక్రందన సభలో తోతాపురి మామిడి రైతులకు (8o4) 12 రూ. లలో ? 8 ఫ్యాక్టరీ తరపున చెల్లించి వుంటే మామిడి రైతులకు భరోసా వుండేదని రైతు నాయకులు పేర్కొన్నారు..టి. జనార్దన్ అధ్యక్షతన జరిగిన ఆక్రందన సభలో ముఖ్య వక్తగా పాల్గొన్న ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కె. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు నెలలకు మునుపే చెల్లించాల్సిన మామిడి బకాయిలు, ఆలస్యం కావడానికి ప్రభుత్వ విధానాలే కారణమన్నారు. ఈ జిల్లా వాసి ముఖ్యమంత్రి కి చిత్తశుద్ధి వుంటే గుజ్జు యజమానులను కట్టడి చేయడం పెద్ద పనేంకాదని పేర్కొన్నారు.. రాజకీయ కారణాలతోనే నేడు గుజ్జు యజమానులే ప్రభుత్వాన్ని నియంత్రిస్తున్నారని పేర్కొన్నారు.. ర్యాంపులు ?2,?3 చెల్లించినా ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహించడం దుర్మార్గం అన్నారు.రాష్ట్రం లో ఏపంటకూ గిట్టుబాటు బాట ధర అందడం లేదని,, మామిడి, టమాటా,, ఉల్లి, మిర్చి, వరితో సహా రైతులందరూ రోడ్డెక్కే పరిస్థితి వచ్చిందని అన్నారు. రైతులు పార్టీలకతీతంగా ఉద్యమించడం ద్వారానే గిట్టుబాటు ధర సాధిస్తామని పేర్కొన్నారు.. చిత్తూరు జిల్లా రైతాంగం ఆ దిశగా ఉద్యమాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల సమస్యల పట్ల ఏమాత్రం చిత్త శుద్ధి లేదని గుజ్జు ఫ్యాక్టరీ వారికే అండగా ఉంటోందని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు మాట్లాడుతూ 2018 నుండి రైతు సంఘం ఆధ్వర్యంలో గుజ్జు ఫ్యాక్టరీల నిర్వాకంపై ఉద్యమిస్తూనే ఉన్నామని పేర్కొన్నారు. రైతు ఉద్యమాలకు కులం అడ్డుపెట్టుకొని రాజకీయం చేయడం శాసనసభ్యునికి తగదన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వాడా గంగరాజు మాట్లాడుతూ జిల్లాలో తయారయ్యే పల్ప్ ను స్థానికంగా టిటిడి ఇతర విద్యాసంస్థలకు సరఫరా చేస్తే రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మామిడి సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి. జనార్ధన్ సి.మనీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆక్రందన సభ అడ్డుకునేందుకు గత నాలుగు వారం రోజులుగా స్థానిక శాసనసభ్యులు తీవ్రంగా ప్రయత్నించారని అయినా విజయవంతం చేసిన రైతన్నకి కృతజ్ఞతలు తెలిపారు. పూతలపట్టు నియోజకవర్గం లో 4 రూపాయల చొప్పున 75 కోట్లు మంజూరు అయినందుకు అభిషేకాలు చేయడం, గొప్ప కాదని ఎనిమిది రూపాయలు చొప్పున ?150 కోట్లు సత్వరం మంజూరు చేయించాలని కోరారు.అలాగే మూడు జిల్లాల పరిధిలో నాలుగు లక్షల మంది రైతులకు ? 370 కోట్ల రూ సత్వరం మంజూరు చేయాలని వారు కోరారు. . ప్రభుత్వం నిబంధనలు పాటించని గుజ్జు ఫ్యాక్టరీల లైసెన్సులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి. హేమలత మాట్లాడుతూ జిల్లాలో మామిడి రైతుల సమస్యల పరిష్కారంలో అన్ని పార్టీ ల సహకారంతో







సంఘటితంగా ఉద్యమిస్తున్నామని ఇందులో కుల,మత బేధాల ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి ఎనిమిది రూపాయలు చెల్లించే విషయంలో గట్టిగా నిలబడాలన్నారు.

ఉపాధ్యక్షులు బి మురళి మాట్లాడుతూ ఉద్యమకారాచరణ భవిష్యత్ కర్తవ్యాలపై విశదీకరించారు. ఈ సమావేశంలో ఏఎస్ఎఫ్ జాతీయ నేత శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేంద్ర,కోశాధికారి సంజీవరెడ్డి ఉపాధ్యక్షులు మునిరత్నం నాయుడు,ఉపమాపతి నాయుడు కార్యదర్శులు బి. శ్రీనివాసులు, మోహన్ రెడ్డి, సందీప్ రెడ్డి, ఓబుల్ రాజు,వైసీపీ నేత రవి, చెంగల్రాయ రెడ్డి, ప్రభాకర్, సురేందర్ రెడ్డి, విజయకుమార్, పూర్ణ చంద్ర రెడ్డి,ప్రకాష్,రాజశేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు..



# శ్రీ షిరిడి సాయి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.

శ్రీకాళహస్తి అక్టోబర్, 15 (గరుడ దాత్రీ న్యూస్) : పట్టణంలోని కొత్తపేట జయసాయి ట్రాక్టర్ స్పేర్ పార్ట్ షాప్ వద్ద శ్రీ షిరిడీ సాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో శ్రీ షిరిడీ సాయి బాబా వారి 107వ సమాధి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా బాబా వారి చిత్రపటానికి హారతులిచ్చి,కొబ్బరికాయలు కొట్టి భజన చేశారు, అనంతరం భక్తులకు,పేదలకు అన్నదానం చేయడం జరిగింది.ఈసందర్భంగా శ్రీ షిరిడీ సాయి సేవా సమితి వారు మాట్లాడుతూ బాబా వారు 1918వ సంవత్సరం అక్టోబర్ 15దు విజయదశమి పర్వదినాన మంగళ వారం 2:30 నిమిషాలకు సమాధి చెయ్యడం జరిగిందని, నాటి నుండి నేటి వరకు ఈ రోజును భక్తులందరూ ఎంతో పవిత్రంగా భావించి బాబా వారిని స్మరించుకుంటూ భక్తి శ్రద్ధల తో పూజలు నిర్వహిస్తున్నారని తాము కూడా గత 20 సంవత్సరాలుగా ఈ రోజును ఘనంగా నిర్వహించుకుంటూ భక్తులకు,పేదలకు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జగదీష్ రెడ్డి, మునస్వామి, రాము గుప్తా, రాజా, జయ కుమార్, సునీల్, ఏవి రమణకవి, గరికపాటి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించండి

వి కోట గరుడదాత్రి న్యూస్ అక్టోబర్ 15

ప్రతి ఒక్కరూ స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేసి ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసేందుకు గాను సహకరించాలని జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ కోరారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల కేంద్రమైన వీకోటలో బుధవారం ఆత్మనిర్భర్ భారత్ అభయాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఆత్మ నిర్భర్ భారత్ లో భాగంగా స్వదేశీ వస్తువుల వినియోగంపై దృష్టి సారించాలన్నారు. మన దేశ ప్రయోజనాల నిమిత్తం ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచాలంటే స్వదేశీ వస్తువుల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. స్వదేశీ గురించి పట్టణ,మారుమూల గ్రామాల్లో గల గడపగడపకు సైతం ఈ ఉద్యమాన్ని తీసుకెళ్లాలన్నారు. అదేవిధంగా జిఎస్టి తగ్గింపు పై ప్రజలు కలిగే లాభాలను వివరించాలన్నారు. ఈ తగ్గింపు వలన ఏఏ వస్తువులపై ధరలు తగ్గుతాయో క్షుణ్ణంగా ప్రజలకు తెలిపాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల మేలుకోరి చేపట్టే కార్యక్రమాలను కమిటీలోని నేతలు గ్రామస్థాయి కార్యకర్తలకు తెలియజేసి సహకరించాలన్నారు. ఆర్థికంగా దేశం బాగుంటే విదేశీ శక్తుల కుట్రలు పనిచేయవ న్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సోమశేఖర్, ప్రధాన కార్యదర్శులు బంగారు రెడ్డి, హేమంత్ కుమార్,, పద్మనాభం, బి ఎన్ రామచంద్ర, చౌడప్ప, యతేంద్ర రెడ్డి, జయశంకర్, గోకుల అయ్యర్, ఉషారాణి, రాజు అమర్నాథ్, బిజెపి నేతలు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు బిజెపి జాతీయ పార్టీ మరియు రాష్ట్ర పార్టీ,జిల్లా పార్టీ ఆదేశాల మేరకు..వికోట మండల%శీ% అధ్యక్షుడు జి.సోమశేఖర్ గారి ఆధ్వర్యంలో వికోట మండల కేంద్రంలో ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి బి.జె.పి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయ్ కుమార్ గారు విచ్చేసి వారు మాట్లాడుతూ ప్రతి ఇంట స్వదేశీ ఉత్పత్తిని వినియోగించాలని , మన దేశ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి దిశలో నడిపించాలని భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి పిలుపుమేరకు ఆత్మ నిర్భర్ భారత్ ప్రతి ఇంటా స్వదేశీ, ఇంటింటా స్వదేశీ కార్యక్రమం మండలంలో ప్రతి పంచాయతీ



లోనూ ప్రతి గడప గడపకు తీసుకెళ్లాలని మండలంలోని బిజెపి కమిటీ నాయకులకు విచ్చేసి కార్యకర్తలకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు బంగారు రెడ్డి,హేమంత్ కుమార్, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మెంబెర్ పద్మనాభం,సీనియర్ నాయకులు బి యన్ రామచంద్ర, చౌడప్ప,యతీంద్ర రెడ్డి,జయశంకర్,గోకుల్ అయ్యర్,మహిళా నాయకురాలు ఉషారాణి,కవితా రాజు,శోభా అమర్నాథ్,నావికా, గారు మరియు మండల నాయకులు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు..

# ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకు పెరుగుతున్న ఆదరణ...

### -తలపా దామోదరం రెడ్డి



ఏర్పేడు, అక్టోబర్, 15 (గరుడ దాత్రీ న్యూస్):

ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపుమేరకు పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి, డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబుఆదేశాల మేరకు ఓట్ చోర్ గద్దిచోడ్ కార్యక్రమం ఏర్పేడు మండలం, పల్లంపేట గ్రామం నందు నిర్వహించడం జరిగినది. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి రాను రాను ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని ఓట్ చోర్ గద్దిచోడ్ కార్యక్రమానికి ప్రజల్లో విశేషమైనటువంటి స్పందన లభిస్తుందని రానున్న రోజులు కాంగ్రెస్ పార్టీవేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు జనార్ధన రెడ్డి, శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోని, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, చరణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు,

## కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి కన్య పూజ నిర్వహించిన ఎమ్మెల్యే మురళీమోహన్

పూతలపట్టు అక్టోబర్ 15 ( గరుడ దాత్రి న్యూస్) పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ ఎమ్మెల్యే కార్యాలయం చిత్తూరు లక్ష్మీ నగర్ కాలనీలో బుధవారం అయ్యప్ప స్వామి కన్య పూజ కార్యక్రమం కన్నుల పండుగ నిర్వహించారు. పూతలపట్టు నియోజకవర్గంలోని అధిక సంఖ్యలో కన్య స్వాములు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి 18 మెట్లకు గురు స్వామి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. మెట్టు మెట్టుకు అయ్యప్ప స్వామి భజన బృందం స్వామి మీద పాడిన పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. విఘ్నేశ్వర స్వామి. కాణిపాకం



వరసిద్ధ వినాయక స్వామి.అయ్యప్ప స్వామి. మురుగన్ పాటలు పాడి అందర్నీ అలరించారు. కన్నె పూజ అనంతరంభక్తులకు స్వామి వారి తీర్థప్రసాదాలు అందించారు. భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం లోని టిడిపి కన్వీనర్లు ప్రజా ప్రతినిధులు అయ్యప్ప స్వామి భక్తులు ప్రజలు పాల్గొన్నారు

# గో సంరక్షణ ట్రస్ట్ కి 5,00,000/- రూపాయలు విరాళం



కాణిపాకం, అక్టోబర్ 15 ( గరుడ ధాత్రి న్యూస్ ) స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకంశ్రీ స్వామి వారి దేవస్థానం గో సంరక్షణ ట్రస్ట్ కి విరాళం - 5,00,000/- రూపాయలు, (చెక్కు) దాత కె.వి. అమర్నాథ్, వారి కుటుంబ సభ్యులు బెంగళూరు వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలు చేయడం నా కర్తవ్యం.. మొరిగే కుక్కలకి సమాధానం చెప్పనవసరం లేదు..

### - ఎమ్మెల్యే డాక్టర్ థామస్

ఎస్ఆర్ పురం న్యూస్... గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ అభివృద్ధి నా కర్తవ్యం నా పని నేను చేసుకుంటూ వెళ్తా మొరిగే కుక్కలకి సమాధానం చెప్పవలసిన అవసరం నాకు లేదు అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు బుధవారం గంగాధర్ నెల్లూరు మండలం సిడిపిఓ కార్యాలయంలో అంగన్వాడి కేంద్రంలో ఫుడ్ మేళాను పరిశీలించి ఫుడ్ టెస్ట్ ను



ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పరిశీలించారు.. ఇక్కడ అన్ని వంటలు ఫుడ్ ఐటమ్స్ చాలా బాగున్నాయి ఇవి పౌష్టికాహారం ఇవి పిల్లలు తప్పనిసరిగా తీసుకుంటే వారికి ఆరోగ్యంగానూ ఉంటారు తెలివిపరులుగా ఉంటారు... గతంలో అన్ని ఆరోగ్యకరమైన వంటలు తింటూ ఆరోగ్యంగా 100 సంవత్సరాలు కూడా జీవించారు ప్రస్తుతం అన్ని వస్తువుల్లో కల్తీ రావడం పౌష్టికం తగ్గడం వల్ల వివిధ రోగాలు వస్తున్నాయి కావున అందరూ పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చు అని తెలియజేశారు అనంతరం తమిళనాడు సూపర్ స్టార్ రజినీకాంత్ డైలాగ్ "ఆరవని కుక్క లేదు, కొరత చెప్పని నోరు లేదు ఈ రెండు లేని ఊరు లేదు మన పని మనం చేసుకుంటే వెళ్లడమే అర్థమైందా రాజా" అని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ రజనీకాంత్ డైలాగ్ చెప్పడంతో సమావేశంలో అందరూ కేరింతలతో చప్పట్లతో ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సార్ ను అభినందించారు.. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మ సునంద, జనసేన ఇంచార్జ్ యుగంధర్ బిజెపి ఇన్చార్జ్ రాజేంద్రన్ మండల పార్టీ అధ్యక్షుడు స్వామి దాస్ ప్రకృతి షెల్టర్ చైర్మన్ పాలసముద్రం టిడిపి నాయకుడు తాళ్లూరు శివ, పెరుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయుడు యాదవ్ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ పాలసముద్రం మహిళా నాయకురాలు ఇందిరమ్మ,పెనుమూరు మండల అధ్యక్షుడు రుద్రయ్య నాయుడు.. మద్రిపల్లి మోహన్ నాయుడు ,సాఫ్ట్వేర్ బాలు పైనేని మురళి, ధనుంజయ నాయుడు కిరణ్ ,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు



## కంటేపల్లిలో శ్రీ కామాక్షిదేవి సమేత శ్రీ ఏకాంబరేశ్వర స్వామి దేవస్థానంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట, నంది, నవగ్రహాల ప్రతిష్ట, మహాకుంభాభిషేక మహోత్సవం.

**పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్.**

మనుబోలు. 15.10.2025.(గరుడ దాత్రి) నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచలం మండలం కంటిపల్లి పడమటి గిరిజన కాలనీలో శ్రీ మహాలక్ష్మి దేవస్థానంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, తూర్పు గిరిజన కాలనీలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానానికి పూజ, ఎస్సీ కాలనీలో శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానానికి శంకుస్థాపన.కంటేపల్లిలో పలు దైవ



కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం చాలా ఆనందంగా ఉందన్న సోమిరెడ్డికామన్ గుడ్ ఫండ్ కింద నిధులు మంజూరు చేయించేందుకు సహకరిస్తానని హామీమంచి కార్యక్రమాలు చేపట్టిన జనసేన నేత బోనుబోయిన ప్రసాద్ తో పాటు గ్రామస్తులకు ప్రత్యేక అభినందన

# గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే

తవణంపల్లి గరుడ ధాత్రిన్యూస్అక్టోబర్ 15 తవణంపల్లి మండలం అరగొండ అపోలో టోటల్ హెల్త్ నందు డెట్టాల్ బనేగా స్వస్థ ఇండియాగ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే 2025 సందర్భంగా అపోలో ఫౌండేషన్ యొక్క టోటల్ హెల్త్ ప్రోగ్రాం,డెట్టాల్ బనేగా స్వస్థ్ ఇండియా డి బి ఎస్ ఐ కార్యక్రమం ద్వారా రికిట్ సంస్థ సంయుక్తంగా రెండు రాష్ట్రాలలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాలలు మరియు సమూహాల స్థాయిలో పరిశుభ్రత, నిరోధక ఆరోగ్యం మరియు పర్యావరణ సంరక్షణ ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలను జరుపుకున్నారు ఈకార్యక్రమానికి రవి భట్నాగర్, డైరెక్టర్ ఎక్స్టర్నల్ అఫైర్స్ అండ్ పార్టనర్‌షిప్స్, రికిట్, మరియు ఉపాసన కామినేని కొణిదెల, వైస్ చైర్‌పర్సన్, అపోలో ఫౌండేషన్, నాయకత్వం వహించారు.

వీరు ఆరోగ్యవంతమైన మరియు పరిశుభ్రమైన భారతదేశ నిర్మాణంలో అవగాహన ప్రవర్తన మార్పు కీలకమని ప్రత్యేకించితెలియజేశారు.టోటల్ హెల్త్ ప్రోగ్రామ్, అపోలో ఆస్పత్రుల వ్యవస్థాపకులు డాక్టర్ ప్రతాప్. సి. రెడ్డి దృష్టి స్ఫూర్తితో మరియు ఉపాసన కామినేని కొణిదెల మార్గదర్శకత్వంలో, శరీరం, మనసు, మరియు ఆత్మ పరంగా సమగ్ర ఆరోగ్య సాధన లక్ష్యంగా ముందుకు సాగుతోంది.

ఇది గ్రామీణ మరియు ఆదివాసీ సమాజాల కోసం నిరోధక ఆరోగ్యం, పోషణ, విద్య, మరియు సుస్థిర జీవనోపాధి అంశాల్లో సమగ్రంగా పనిచేస్తూ, స్వచ్ఛ భారత్ మిషన్కు అనుసంధానంగా ఉంది. ఈ వేడుకల్లో పాఠశాల విద్యార్థులు, సమాజ సభ్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. చేతులు శుభ్రతయొక్కప్రాముఖ్యతను ప్రదర్శించారు, మరియు ఈ ఏడాది గ్లోబల్ థీమ్ చేతులు శుభ్రతకు అనుగుణంగా పరిశుభ్రత, ఆరోగ్యం, పర్యావరణ బాధ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టడం. సమావేశాన్ని ఏర్పాటు చేసినప్రేమానంద్, డి ఈ ఓ అపోలో ఫౌండేషన్ టోటల్ హెల్త్‌బీడాక్టర్ అరుణ్ గంగాధరన్, జనరల్ మేనేజర్‌బీడాక్టర్ గాయత్రి, హరిత, భవానా, జ్యోత్స్నా, జవీదు, టోటల్ హెల్త్ టీమ్ ఎంఈఓ హేమలత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో సమన్వయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అటవి శాఖ ప్రధాన అధికారులు

మేరు సింగ్, ఐ ఎఫ్ ఎస్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్,రోహిత్ గోపిడి, డి ఎఫ్ ఓ నాగర్ కర్నూల్, తెలంగాణ

తమ సందేశాల ద్వారా పరిశుభ్రమైన వాతావరణం మరియు ఆరోగ్యవంతమైన సమాజాల మధ్య ఉన్న




అనుబంధాన్నిప్రతిపాదించారు. గత దశాబ్ద కాలంగా, డెట్టాల్ బనేగా స్వస్థ్ ఇండియా దేశవ్యాప్తంగా పరిశుభ్రత మరియు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ కోట్లాది మంది జీవితాల్లో మార్పు తీసుకువస్తోంది. ఈ భాగస్వామ్యం ద్వారా, అపోలో ఫౌండేషన్ టోటల్ హెల్త్ మరియు రికిట్ కలిసికట్టుగా"శుభ్రమైన చేతులు ఆరోగ్యవంతమైన దేశం" అనే లక్ష్యాన్ని మరింతగా బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు




## బలిజకండిగా టు బెంగళూరు నూతన వెన్ సన్ బస్సును ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎంఎల్ఏ డాక్టర్ థామస్



ఎస్ఆర్ పురం న్యూస్... బలిజ కండిగ టు బెంగళూరు నూతన వెన్ సన్ బస్సును ప్రభుత్వ విప్ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ప్రారంభించారు.. బుధవారం గంగాధర్ నెల్లూరు మండలం అల్లి ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి జండా ఊపి ప్రారంభించి అనంతరం నూతన బస్సును ఎమ్మెల్యే డాక్టర్ థామస్ డ్రైవింగ్ చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి మహానగరం బెంగళూరులో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో పాలసముద్రం మండలం గంగాధర్ నెల్లూరు మండలం చెందిన చాలామంది బెంగళూరులో స్థిరపడ్డారు వీరి కోసం ప్రత్యేకంగా సొంత గ్రామాల నుంచి బస్సు ఏర్పాటు చేయడం వారికి ఎంతో ఉపయోగం.. అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రకృతి షెల్టర్ చైర్మన్ పాలసముద్రం టిడిపి యువ నాయకుడు తాళ్లూరి శివ , పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణమ నాయుడు యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ మహేష్ నాయుడు దేవపత్ని ధనుంజయ నాయుడు పాలసముద్రం మండలం టిడిపి మహిళా నాయకురాలు ఇందిరమ్మ మండల పార్టీ అధ్యక్షుడు స్వామి దాసు జనసేన ఇన్చార్జి యుగంధర్ బిజెపి ఇన్చార్జ్ రాజేంద్రన్, సాఫ్ట్వేర్ బాలు పైనేని మురళి ప్రసాద్ దేవపత్ని కిరణ్ ఆర్ముగం బుజ్జి నాయకులు తదితరులు పాల్గొన్నారు



## బదిలీపై వెళుతున్న ఎస్. పి.ఎం వేమూరు రమణయ్యకు సన్మానం..

### - సబ్ పోస్ట్ ఆఫీస్ లో కార్యక్రమం.

మనుబోలు. 15.10.2025.(గరుడ దాత్రి ) మనుబోలు సబ్ పోస్ట్ ఆఫీస్ లో ఎస్. పి. యం గా పనిచేస్తూ గూడూరుకి బదిలీపై వెళుతున్న.ఎస్. పి. యం. వేమూరు రమణయ్యను బుధవారం సాయంత్రం పోస్ట్ ఆఫీస్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. రిటైర్డ్ ఉద్యోగి చింతల సుబ్బరామయ్య సమక్షంలో కొత్త ఎస్. పి. యం. రవి. యల్ అషర్ నాయుడు సమక్షంలో మండలంలోని పోస్ట్ ఆఫీస్ సిబ్బందిబి.(బి. పి. యం. లు. ఇ. డి. యం. సి. లు) అంతా వచ్చి. వీడ్కోలు సన్మాన కార్యక్రమం. నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా బదిలీపై వెళుతున్న ఎస్. పి. యం.వేమూరి రమణయ్య మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ లో పనిచేసే సిబ్బంది ప్రజలకు మంచి సేవలు అందించి గుర్తింపు తెచ్చుకోవాలని చెప్పారు. ఉన్న ఉద్యోగాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని కేవలం నాలుగు గంటలకే నెలకు రూ 20,000 జీతం వస్తుంటే చాలామంది తక్కువ జీతం అని అసంతృప్తిలో ఉన్నారని పేర్కొన్నారు. బయట షాపుల్లో పనిచేసే వాళ్లు 8,12 గంటలు పని చేస్తే 6 7. 10,వేల రూ లోపల పని చేస్తూ కష్టపడి కుటుంబాలు నెట్టుకొస్తున్నారని ఇది గమనించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. మూడు సంవత్సరాలు సబ్ పోస్ట్ ఆఫీస్ లో పనిచేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఉద్యోగికి బదిలీలు సాదారణమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొత్తగా వచ్చిన ఎస్పీఎం రవి. యల్. అషర్ నాయుడు మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగి చింతల సుబ్బరామయ్య రమణయ్య మూడు సంవత్సరాలు ఇక్కడ పనిచేసే మంచి పేరు తెచ్చుకున్నాడని కితాబునిచ్చారు. వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది చింతల సుబ్బరామయ్య. పవన్.రమేష్. పి. సత్య నారాయణ. (సత్యాలు) జానకి. పెంచలయ్య. సురేష్. సుమాయ. సుబ్బమ్మ లావణ్య పెంచలమ్మ స్వప్న కవిత మమత. తదితరులు పాల్గొన్నారు.



## చెట్టుకు ఉరి వేసుకుని యువకుడు మృతి.

### - ఆత్మహత్యపై పోలీసులు విచారణ.

మనుబోలు. 15.10.2025(గరుడ దాత్రి ) చెన్నై కలకత్తా 16వ నంబరు జాతీయ రహదారి పక్కన కాగితాల పూరు రోడ్డు డాబా హోటల్ సమీపంలో చెట్టుకు ఉరేసుకుని యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చెట్టుకు వేలాడుతున్న యువకుడు మృత దేహం గురించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడు జట్ల కొండూరు అరుంధతి వాడకు చెందిన కసుమూరురాగయ్య (లేట్) ప్రమీలమ్మ. మూడో కుమారుడుకసుమురు రమేష్ (18)గా గుర్తించారు. రమేష్ పశ్చిమగోదావరి జిల్లా కాకినాడవద్ద సూరాయపాలెం లో రమేష్ ఇంటర్ మొదటి సంవత్సరం చదివి అక్కడ చాలించి వచ్చేసినట్లు సమాచారం.టి. సి. తీసుకుని మనుబోలు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లో సెకండ్ ఇయర్ చేరాడు. ఈ ప్రయత్నం లో ఇంటర్ సెకండ్ ఇయర్ సాంకేతికకారణంతో పరీక్షలురాయలేక పూయాడు. దింతో రమేష్ మదన పడుతున్నట్లు చెబుతున్నారు. మృతుడు అమ్మ దగ్గర్లో గోడాన్ పనికి వెళ్లి సాయంత్రం వచ్చేలోపు రమేష్ ఇంటి నుండి బయటకు వచ్చేసి నట్టు సమాచారం. చెట్టుకి ఉరి వేసుకుని చనిపోవడం వెనుక బలమైన కారణం ఉంటుందని పోలీసులు విచారిస్తున్నారు.ప్రేమ విపలమా లేక వేరే కారణమా? తెలియాలిసి ఉంది. పోస్టుమార్టం పూర్తిచేసే మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. సెల్ ఆన్ చేసి చూస్తే ఏమైనా సమాచారం దొరికే అవకాశం ఉందని పోలీసులు ప్రయత్నిస్తున్నారు. మృతుడు రమేష్ చాలా చురుకుగా హుషారుగా ఉంటాడని క్రికెట్లో బౌలింగ్ బ్యాటింగ్ లో ఆల్ రౌండర్ ప్రతిభ చూపిస్తూ గ్రామీణ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నట్లు ఆ కాలనీలోని యువకులు చెబుతున్నారు. రమేష్ ఆత్మహత్య జట్ల కొండూరులో సంచలనం సృష్టించింది కుటుంబంలో విషాదం నింపింది. ఆత్మహత్య చేసుకునే అంత పిరికి వాడు కాదని రమేష్ ఇలా ఉరివేసుకోవడం పైన అందరూ ఆశ్చర్యాన్ని గురవుతున్నారు. ఎస్.ఐ శివ రాకేష్ కేసు దర్యాప్ చేసి విచారణ చేపట్టారు.

## వివిధ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించిన డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి!

### -సమస్యల తల ఎత్తకుండా ప్రజల సౌకర్యం బూతులు ఏర్పాటు చేయాలి

పూతలపట్టు అక్టోబర్ 15 ( గరుడ ధాత్రి న్యూస్):

పూతలపట్టు మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులతో బుధవారం పూతలపట్టు తాసిల్దార్ కార్యాలయం నందు డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ చెందిన నాయకుడు మండలంలో పలు సమస్యలపై ఆమె దృష్టికి తీసుకెళ్లారు. 2019 సంవత్సరం ఎన్నికలు జరిగిన సమయంలో మండలంలో పలు పోలింగ్ స్టేషనులకు ప్రజలకు ఓటు వేయడం కోసం అసౌకర్యంగా ఉందని అప్పటి కోఆర్డినేటర్ పిటిషన్ దాఖలు



చేశారని అలాంటి సమస్యల తల ఎత్తకుండా ఈసారి ప్రజల సౌకర్యం బూతులు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతన ఉందని నాయకులు కోరారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ సమస్యలపై తాసిల్దార్ వద్ద నుంచి నివేదిక తెప్పించుకుంటానని వారికి సలహా ఇచ్చారు. అదేవిధంగా పార్టీలకు సంబంధించిన మీటింగ్లకు ప్రతి పార్టీకి చెందినవారు తప్పకుండా నాయకులు హాజరు కావాలని ఆమె కోరారు. సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థులు ఓటు వేసే సమయానికి 18 సంవత్సరం ఉండాలని ఆమె కోరారు. పోటీ చేయు అభ్యర్థులు కచ్చితంగా గ్రామపంచాయతీలో స్థానికలై ఉండాలని ఈ కార్యక్రమంలో తెలుగుదేశం బిజెపి కాంగ్రెస్ వైసీపీ నాయకులు ఎన్నికల డి.టి మోహన్ రాజు, పూతలపట్టు డి.టి మునికృష్ణ డిప్యూటీ తాసిల్దార్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## పి పి ఎస్ అధ్యక్షులు నరసింహులుకు సన్మానం



పలమనేరు, అక్టోబర్ 15 ( గరుడ ధాత్రి న్యూస్ ) : పలమనేరు పరిరక్షణ సమితి ( పి పి ఎస్ ) అధ్యక్షులుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన టి.ఎల్. నరసింహులును పలమనేరు బలిజ అభ్యుదయ సేవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బుధవారం స్థానిక పీజేసీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శాలువా, పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో బలిజ అభ్యుదయ సేవా సంఘం గౌరవాధ్యక్షులు, సుధాకర్, అధ్యక్షులు రూపేష్, పి జె సి బాబు, దైవప్రసాద్, గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్, జిల్లేడు అరుణ్ కుమార్, సుదర్శన్ బాలాజీ, గణేష్, కోటేశ్వర్లు, కిరణ్, చెంచు రెడ్డి రాయల్, లక్ష్మీపతి, పుష్పాలు వెంకటేశ్వర్లు, ముని రాజా, గంటా ఊరు చంద్ర, శ్యామ్, డాక్టర్ జనార్దన్, నరేష్, శంకరప్ప, జగదీష్, సుబ్రహ్మణ్యం, భాస్కర్, రఘు, కిషోర్, చంద్ర లతోపాటు బలిజ అభ్యుదయ సేవా సంఘం సభ్యులందరూ పాల్గొన్నారు

# లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు గ్రహీత ముని రామ్ రెడ్డికి ఘన సన్మానం

తిరుచానూరు గరుడ ధాత్రి న్యూస్.....

ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్,టాక్ ఆఫ్ ది టౌన్ ఎడిటర్ ,హిందూ విలేకరుల సమితి రాష్ట్ర అధ్యక్షులు మునిరామ్ రెడ్డి కి గత ఆదివారం తిరుపతి మహతి ఆడిటోరియంలో రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ లింగుట్ల రమేష్ నాథ్ చే...వే ఫౌండేషన్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అందుకున్న సందర్భంగా తిరుచానూరు అమ్మవారి సన్నిధిలోని ఓ ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం రాత్రి మునిరామ్ రెడ్డిని పలువురు ప్రముఖులు,బందుమిత్రులు సన్మానం వేడుక నిర్వహించారు. టాక్ ఆఫ్ ది టౌన్ టీమ్, ముని రామ్ రెడ్డి సతీమణి బిజెపి నాయకురాలు పుష్పరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హిందూ సంఘాల నాయకులు మరియు టీడీపీ,బిజెపి,జనసేన నాయకులు హాజరై అభినందనలు,శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మునిరామ్ రెడ్డి సమాజం పట్ల చేస్తున్న సేవలను కొనియాడారు.శ్రీ పద్మావతి అమ్మవారి అనుగ్రహంతో అనితర సాధ్యమైన పునర్జన్మ పొంది సెకండ్ లైఫ్ లో... లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు శుభ దినం ,ఆనందదాయకం అని,సమాజంకోసం,హిందూ ధర్మం కోసం ధైర్యంగా పోరాడుతూ,తిరుపతితోపాటు , తిరుచానూరులో సామాన్య భక్తుల,ప్రజల పక్షాన నిలబడి తన వంతు బాధ్యతగా నిరంతరం పోరాడటం గొప్ప విషయం అని,అదే విధంగా ఈ మధ్య విజయ గణపతి ఆలయాన్ని ప్రారంభించిన తీరు ప్రశంసనీయమని అన్నారు.మునిరామ్ రెడ్డి ని సన్మానించడం మనల్ని మనం సన్మానం చేసుకోవడమేనని ,అదే అమ్మవారి ఆలయ పవిత్రత,యోగిమల్లవరం పరసారేశ్వర స్వామి ఆలయ ప్రశస్తం తెలుపుతూ...త్వరలో తిరుచానూరులో ప్రారంభించే తిరుచానూరు హిందూ రక్షణసమితి సంస్థకు కూడా మునిరామ్ రెడ్డిని అధ్యక్షుడిగా ప్రకటించి కరతాళ ధ్వనులతో.. %ా% అందరం స్వాగతించాలని కోరారు. అనంతరం ఏర్పాటు చేసిన తేనీటి విందు సందడిగా సాగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి ,తిరుచానూరు మిత్రులు,మీడియా మిత్రులు,వివిధ పార్టీల నాయకులు,శ్రీ దివ్యాంగ్ సేవా కేంద్రం ట్రస్టు చైర్మన్ నెల్లూరు ముని లక్ష్మీ,హిందూ ఉపాధ్యాయ సమితి జాతీయ అధ్యక్షులు మహేష్ దేగల, యోగి మల్లవరం శ్రీ పరాశరేశ్వర స్వామి వారి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ యం.నీలకంఠం,మరియు బోర్డు సభ్యులు శేషాద్రి,శంకర్ రెడ్డి, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్,చంద్రగిరి నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు,తిరుచానూరు 7 వార్డు సభ్యులు మునిరత్నం రెడ్డి,చిత్తూరు పార్లమెంట్ సెక్రటరీ మోహన్ రెడ్డి,టీడీపీ తెలుగు యువత నాయకుడు సూరా బాలాజీ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు కృష్ణ,తిరుచానూరు బిజెపి అధ్యక్షులు ఇంద్రారెడ్డి,సీనియర్ నాయకులు విజయ్ కుమార్,వెంకటేశ్,అవిలాల శ్రీధర్,మణి,జనసేన రూరల్ అధ్యక్షులు వెంకట్ రాయల్,సమరసింహ రెడ్డి,బంధు మిత్రులు ఎంపీటీసీ శేఖర్ రెడ్డి,సుకుమార్,మీడియా ప్రతినిధులు పొన్న రవికుమార్,హరి కృష్ణ, కల్యాణ్,మార్కండేయ రెడ్డి ,స్తానిక అమ్మవారి ఆలయ అర్చకులు తదితరులు ఆశీస్సులు అందించి, వెల్లువెత్తిన అభినందలు శుభాకాంక్షలు తెలిపారు



# కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఉద్యోగం నుండి తొలగించిన తపాలా ఉద్యమ జాతీయ నాయకుడు మహాదేవయ్య ను వెంటనే తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలి



బంగారుపాళ్యం గరుడ ధాత్రి న్యూస్ అక్టోబర్ 15 కేంద్ర ప్రభుత్వం గ్రామీణ తపాలా ఉద్యోగుల సంక్షేమం కోసం నియమించిన కమలేష్ చంద్ర కమిటీ ఇచ్చిన సానుకూల సిఫార్సులను అమలు చేయని కారణంగా కామ్రేడ్ మహదేవయ్య నాయకత్వంలోని ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ఆధ్వర్యంలో తక్షణమే కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సుల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 2023 డిసెంబర్ నెలలో నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చి నాలుగు రోజులపాటు సమ్మెను నిర్వహించిన అనంతరం తపాలా శాఖ ఉన్నతాధికారులు హామీ ఇచ్చిన అనంతరం ఆ సమ్మెను నిలిపివేయడం జరిగింది. ఆనాడు జరిగిన సమ్మెకు నాయకత్వం వహించినందున కామ్రేడ్ మహదేవయ్య కి చార్జిషీట్ ఇచ్చి కక్షపూరితంగా ఈనెల 8వ తేదీన ఉద్యోగం నుండి తొలగించిన నేపథ్యంలో ఈరోజు దేశవ్యాప్తంగా నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ మరియు ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ల పిలుపుమేరకు దేశవ్యాప్తంగా అన్ని డివిజనల్ కార్యాలయాలు ముందర నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. దీనిలో భాగంగా చిత్తూరు జిల్లా కేంద్రంలోని ప్రధాన తపాలా కార్యాలయం వద్ద తపాలా ఉద్యోగులు నిరసన కార్యక్రమాన్ని %ూా×+ఙూఖ% రాష్ట్ర యూనియన్ నాయకులు రాజేంద్ర ప్రసాద్, డివిజన్ సెక్రటరీ అరుణ, మదనపల్లె సెక్రటరీ శివ ప్రసాద్, కుప్పం సెక్రటరీ కార్తీక్, డివిజనల్ నాయకులు ఓం ప్రకాష్, రవి, రామాంజనేయులు, తదితర నాయకుల తో పాటు సుమారు 150 మంది గ్రామీణ తపాలా ఉద్యోగులు పెద్ద ఎత్తున ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. వీరికి %చీఖీూజు% యూనియన్ నాయకులు ఏవీ. భాస్కర్,సర్దార్, రామమూర్తి, మహదేవన్ మద్దతు తెలిపారు. ఇప్పటి కైన అన్యాయం గా విధుల నుండి తొలగించిన %ూా×+ఙూఖ% ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ కామ్రేడ్ మహాదేవయ్య ని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కానీ పక్షం లో పోరాటం ముమ్మరం చేస్తామని %ూా×+ఙూఖ% డివిజనల్ సెక్రటరీ అరుణ తెలిపారు.

# కాణిపాకంలో ఘనంగా సాయిధరమ్ తేజ్ జన్మదిన వేడుకలు





కాణిపాకం అక్టోబర్ 15 (గరుడ ధాత్రి న్యూస్)
తమ అభిమాన నటుడు సాయి ధర్మ తేజ్ జన్మదిన వేడుకలను అభిమానులు బుధవారం కాణిపాకంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీ వరసిద్ధి వినాయక స్వామికి వారికి ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం కాణిపాకం బస్టాండు వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బాలు ఆర్ సి, సతీష్, గౌతం, మోతీష్,రికి యాదవ్, కృష్ణ, సంతోష్,కేశవ, ఢిల్లీ, యువరాజ్, ప్రేమ్, నాని, కుమార్, సల్మాన్, అఖిల్, శ్రావణ్, దిగి, చౌదరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాత్రి భారీ కేకును కట్ చేసి పంచిపెట్టారు.

# సదరం క్యాంపును సందర్శించిన ఆర్ పి డబ్ల్యు డి చట్టం అమలు జిల్లా కమిటీ సభ్యులు



నగరి, అక్టోబర్ 15:
నగరి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు సదరం క్యాంపును జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు సందర్శించిన వికలాంగుల హక్కుల చట్టం 2016 అమలు చిత్తూరు జిల్లా కమిటీ సభ్యులు కొణతం చంద్రశేఖర్, మురళి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులు సదరం రీ అసెస్మెంట్ లో హెల్త్ మరియు వికలాంగుల పెన్షన్ దారులు పెన్షన్ మార్పు మరియు రద్దు నోటీసులను సచివాలయ సిబ్బంది ద్వారా జిల్లా వ్యాప్తంగా సుమారు 6,351 మంది అందుకోవడం జరిగిందని తెలిపారు. వీరిలో ఎక్కువ శాతం మంది అర్హులైనప్పటికీ డాక్టర్లు అనర్హులుగా గుర్తించారని, తిరిగి వారి అర్హతను నిర్ధారించుకోవడానికి ప్రభుత్వం రెండో సారి అప్పీల్ కు అవకాశం కల్పించిందని ఆ మేరకు జిల్లాలో పుంగనూరు, కుప్పం, పలమనేరు, చిత్తూరు మరయు నగరి ప్రభుత్వ హాస్పిటల్ నందు ఈ నెల 8వ తేదీ నుంచి అప్పీల్ రీ అసెస్మెంట్ ప్రారంభమైందని తెలిపారు. ప్రతి క్యాంపులో వారంలో మూడు రోజులు బుధ గురు శుక్రవారాలలో శారీరక దివ్యాంగులు 25, వినికిడి లోపం 25, అంధత్వం 20, మానసిక వైకల్యం 20 మంది చొప్పున హాజరయ్యేలా సంభంధిత ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సచివాలయ సిబ్బంది బాధ్యత వహించాలని ప్రభుత్వం సూచించింది. నగరి సదరం క్యాంపు నందు నోటీసులు అందుకున్న దివ్యాంగులు కొందరు వారికి కేటాయించిన తేదీల్లో హాజరు కాలేదని గుర్తించారు. అటువంటి వారి గురించి కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్తామని వారు చెప్పారు. సదరం క్యాంపుకు హాజరయ్యే దివ్యాంగుల కొరకు త్రాగు నీరు, మౌలిక సదుపాయాలు కల్పించారు. జిల్లా కమిటీ సభ్యుల వెంట హాస్పిటల్ సూపరింటెండెంట్ ప్రభావతి, నర్సింగ్ సూపరింటెండెంట్ రాజారత్నమ్మ, సీపీఓ ఎవి ప్రసాద్, డాక్టర్ల బృందం మరియు స్థానిక దివ్యాంగ సంఘాల నేతలు కేశవన్, వేలు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీ లోని డానియెలి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ నాలుగు గోల్డ్ , ఒక సిల్వర్ అవార్డులు

శ్రీసిటీ, అక్టోబర్ 15, 2025:
క్వాలిటీ సర్కిల్ ఫోరం ఆఫ్ ఇండియా తిరుపతి చాప్టర్ నిర్వహించిన “చాప్టర్ కన్వెన్షన్ ఆన్ క్వాలిటీ కాన్సెప్ట్స్ (%జజూజ%)” పోటీలలో అత్యున్నత నాణ్యత పనితీరుకు గాను శ్రీసిటీ లోని డానియెలి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ నాలుగు గోల్డ్ అవార్డులు, ఒక సిల్వర్ అవార్డును గెలుచుకుంది.దీంతో పాటు విశిష్ట నాయకత్వ ప్రతిభకు గాను డానియెలి కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (%జూా%) పి.శ్రీనివాసరావుకు “ట్రాన్స్‌ఫార్మేషనల్ లీడర్‌షిప్ అవార్డు” ప్రదానం చేశారు. ఆయన సామర్థ్యం, దార్శినికత, పటిష్ట నాయకత్వ లక్షణాలకు గాను అవార్డు దక్కింది. ఇది శ్రీసిటీకి గర్వకారణం అని వ్యాఖ్యానించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, డానియలి యాజమాన్యం, సిబ్బందికి అభినందనలు తెలిపారు. మంచి ఆవిష్కరణలు, నాయకత్వాన్ని పెంపొందిస్తున్న శ్రీసిటీ పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థకు ఇది అద్దం పడుతోంది అన్నారు. ఇటలీకి చెందిన ప్రపంచ ప్రఖ్యాత డానియెలి గ్రూప్ కు చెందిన శ్రీసిటీ లోని డానియెలి ఇండియా కంపెనీ అధిక నాణ్యతతో కూడిన స్టీల్ ప్లాంట్ మెషినరీ, రోలింగ్ మిల్స్ వంటి పరికరాలను తయారు చేస్తోంది. భారతదేశ పారిశ్రామిక వృద్ధి, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో



ఇది కీలక పాత్ర పోషిస్తోంది. ఈ విజయంతో శ్రీసిటీ ప్రాంతం వినూత్న పారిశ్రామిక ఆవిష్కరణ, నాయకత్వ కేంద్రంగా ఎదుగుతోందని స్పష్టం చేస్తోంది.

# జీడీరేవుల వంక వద్ద అదుపుతప్పిన బొలెరో

సోమల, అక్టోబర్ 15 ( గరుడ ధాత్రి న్యూస్ ):
సోమల మండలం జీడీరేవులవంక వద్ద టమాటా లోడ్తో వస్తున్న బొలెరో వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రోడ్లు పాక్షికంగా దెబ్బతినడంతో, వాహనం ఒక చిన్న గుంతలో దిగబడింది. ఈ ఘటనతో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని
సోమల ఎస్ఐ శివశంకర్ కోరారు. అలాగే వాతావరణంలో ఆకస్మిక మార్పుతో కురిసిన వర్షం కారణంగా ప్రజలు, రైతులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు కోరుతున్నారు.



# నేడు సాధారణ సర్వసభ్య సమావేశం

సోమల, అక్టోబర్ 15 (గరుడ దాత్రి న్యూస్):
సోమల మండలం ఎంపీడీవో కార్యాలయం వద్ద సమావేశ మందిరం నందు గురువారం ఉదయం 11 గంటలకు సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అధికారులు వారి శాఖకు సంబంధించిన ప్రగతి నివేదికలు 10 సెట్లు మండల కార్యాలయమునకు రెండు రోజులు ముందుగా సమర్పించవలెను అన్నారు. అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తప్పక హాజరు కావాలన్నారు. అధికారులు వారి తరఫున సహాయకులు సమావేశమునకు పంపకూడదని అధికారులే రావాలని ఆయన కోరారు.

# పేదల పిల్లలను సైతం డాక్టర్లుగా చూడాలని మంచి సంకల్పంతో వైద్య కళాశాలలను మంజూరు చేయించుకున్నసహృదయుడు మన జగనన్న/మేరీగ

## పేద పిల్లలకు వైద్య విద్య అందకుండా చేసేందుకే మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ-తండ్రి బాటలోనే తనయుడు మన జగన్

కోట అక్టోబర్ 15 (గరుడ ధాత్రి న్యూస్ ).
పేద విద్యార్థులు సైతం వైద్య విద్య నభ్యసించిడాక్టర్లు కావాలన్నదే మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్సార్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి సంకల్పమని ఎమ్మెల్సీ మేరిగా మురళీ నొక్కి వక్కాణించారు. బుధవారం కోటమండలంలోని జరుగుమల్లి, నెల్లూరు పల్లి గ్రామాలలో నిర్వహించిన వైద్య విద్య ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగాగతంలో మన జగన్ మోహన్ రెడ్డి మంజూరు చేయించుకున్న 17 వైద్య కళాశాలలను ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రైవేట్ పరం చేసేందుకు తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా జరిగిన సభలలో పాల్గొని మే రిగా మాట్లాడుతూ దివంగత నేతమాజీముఖ్యమంత్రివర్యులు మన జగన్మోహన్ రెడ్డి తండ్రివైయస్సార్ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఫీజ్ రీయంబర్స్మెంట్ ప్రవేశపెట్టి పేద విద్యార్థులు సైతం ఉన్నత చదువులు చదివి ప్రస్తుతం సమాజంలో ఒక ఉన్నతమైన స్థాయిలో ఉన్నారంటే అది వైయస్సార్ పుణ్యమే అన్నారు. తండ్రి వెళ్లిన బాటలోనే తనయుడు జగన్మోహన్ రెడ్డి పేదల అభ్యున్నతికి వారి ఉన్నత చదువులకొరకుముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 17 కొత్త కళాశాలలను కేంద్రం నుంచి మంజూరు చేయించారని, అందులో ఐదింటిని నిర్మించడం జరిగిందన్నారు. మిగిలిన 12ను ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రైవేటు వాళ్లకు కట్టబెట్టినందుకు చేసిన పన్నాగంపై వ్యతిరేక గళం వినిపించాలని చేస్తున్న ప్రయత్నమే ఈ కోటి సంతకాల ప్రయత్నమన్నారు. ఎన్నికల సమయంలో ఊహ కందని కల్లబొల్లి వాగ్దానాలతో అందలం ఎక్కిన తరువాత వాటిని మరచి ఆ మేనిఫెస్టోని తుంగలో తొక్కి విధానం చంద్రబాబునాయుడు కి కొత్తేమీ కాదన్నారు. అందులో భాగమే వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేసే కుయుక్తి అన్నారు. 20024 లో జరిగిన ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలు అంటూ ఇచ్చి ప్రస్తుతం వాటిని పూర్తి చేయనటువంటి పరిస్థితి మనం చూస్తున్నామన్నారు. అందలమెక్కి ఒకటిన్నర సంవత్సరం కావచ్చిన ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయని పరిస్థితి మనం గమనిస్తున్నామన్నారు. ఇప్పటికే జనాలు ఈ ప్రభుత్వంపై విసుగు చెంది ఉన్నారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఈకపటనాయకులకు బుద్ధి చెబుతారన్నారు. పేదలు కార్పొరేట్ ఆసుపత్రులలో సైతం ఉచితంగా చికిత్స అందించుకునే ఆరోగ్యశ్రీ పథకాన్ని కూడా తుంగలో తొక్కారన్నారు. ఆనాడు ఈ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఎంతో మంది పేదల ప్రాణాలను కాపాడిన ఉదంతం మనకు తెలుసు అన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఒకటిన్నర సంవత్సర కాలమైన ఇప్పటివరకు ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి ,50 ఏళ్లకే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు వృద్ధాప్య పింఛన్ పరకాల గురించి ఊసే లేదన్నారు. తల్లికి వందనం పథకం అరకొరగా ఇచ్చారన్నారు. మన రాష్ట్రంలో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బడులు ఏ విధంగా తీర్చిదిద్దబడ్డాయో పేదలకు సైతం ఇంగ్లీష్ మీడియం చదువుకల్పించినమహనీయుడుమన జగనన్న అన్నారు. ఈ సభలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుబీసీనాయకులైనటఉప్పల ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్నది రెడ్బుక్ రాజ్యాంగమని న్యాయం అడిగిన వారిపై తప్పుడు కేసులు నమోదు చేసి జైల్లో పెట్టడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడంజరిగిందన్నారు. జైల్లో పెట్టిన భయపడేది లేదని న్యాయం కోసం పోరాడుతూనే ఉంటామని ఆయన చెప్పారు. ఎస్సీ ఎస్టీ మైనారిటీ బలహీన వర్గాలకు మంచి భవిష్యత్తు రావాలంటే మరల మన జగనన్నని రాబోయే ఎన్నికలలో గొప్ప మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రిని



చేసుకోవాలని ఆయన చెప్పారు. అనంతరం సంతకాల సేకరణ జరిగింది. జరుగుమల్లిలో కస్తూరయ్య ఆధ్వర్యంలోనూ, నెల్లూరు పల్లిలో నేదురుమల్లి హరీష్ రెడ్డి ఆధ్వర్యంలోనూ సభ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, చెంచు రాఘవరెడ్డి ,గోపాల్ రెడ్డి ,శ్రీనివాసులు రెడ్డి, రాధాకృష్ణారెడ్డి ,రాజారెడ్డి, చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి పాముల సురేంద్ర కనుపూర్ జగదీష్ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల తిరుపతి అభివృద్ధి కమిటీ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు

ఈరోజు తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాల నందు ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఐఏఎస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అభివృద్ధి కమిటీ కో చైర్మన్ గౌరవనీయులు శ్రీ ఆరని శ్రీనివాసులు గారు శాసనసభ్యులు తిరుపతి, కన్వీనర్ అండ్ మెంబర్ డాక్టర్ జి ప్రమీల దేవి, సూపరింటెండెంట్ ప్రసూతి వైద్యశాల వైద్యశాల తిరుపతి అభివృద్ధి కమిటీ మెంబర్స్ డాక్టర్ రవి ప్రభు గారు ప్రిన్సిపాల్ ఎస్ వి మెడికల్ కాలేజ్ తిరుపతి, శివరాం రెడ్డి గారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డాక్టర్ ఆనంద్ మూర్తి గారు వైద్య సేవల సమన్వయ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ జిల్లా వైద్య శాఖ ఆరోగ్య అధికారి శ్రీ లక్ష్మీపతి గారు శ్రీ కాజా మొహిద్దిన్ శ్రీ కరణం సందీప్ మరియు డాక్టర్ ఆర్ఆర్ రెడ్డి గారు సి ఎస్ ఆర్ ఎమ్ ఓ పైవారు హాజరయ్యారు ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలకు సంబంధించి వసతులు కల్పనలో మరియు వైద్య సేవలు మెరుగుపరచడంలో పలు కీలక విషయాలపై చర్చించడం జరిగింది.

ఈ సమావేశంలో ఈ సమావేశంలో అభివృద్ధి పనులు ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల అభివృద్ధికి కోటి 30 లక్షల రూపాయలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలపడం జరిగింది

1. విద్యుత్ అంతరాయాల్ని నివారించడానికి జనరేటర్స్ ఆటోమేటిక్ సిస్టం ఏర్పాటు చేయడానికి 11 లక్షలు మంజూరు చేయడం జరిగింది
2. ప్రస్తుత ఆస్పత్రి నుంచి రుయా ఆసుపత్రికి రోగులను తిప్పుట కొరకు ఎలక్ట్రిక్ వెహికల్ కలెక్టర్ గారి ఫండ్స్ ద్వారా మంజూరు చేయడం జరిగింది
3. ప్రసూతి ఆసుపత్రి వెలుపల రోగులు యొక్క సహాయకులు కూర్చునుటకు 25 సిమెంట్ బెంచీలు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది
4. ప్రభుత్వ ప్రకృతి వైద్యశాల ఆవరణంలో రోగుల 20 లక్షలతో మరుగుదొడ్లు నిర్మించుటకు ఆమోదం తెలపడం జరిగింది
5. ప్రసూతి వైద్యశాల ముందు భాగం నందు సీసీ రోడ్డు నిర్మాణం కొరకు ఆమోదం తెలపడం జరిగింది
6. ప్రస్తుత వైద్యశాల పార్కింగ్ ఏరియా నందు సిమెంట్ ఇటుకలు ఏర్పాటు చేయుటకు ఆమోదం తెలపడం జరిగింది
7. ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల నందు రక్త పరీక్షలు మెరుగ్గా నిర్వహించుటకు 17 లక్షల రూపాయలతో పూర్తిస్థాయి ఆటోమేటిక్ అనలైజర్ మంజూరు చేయడం జరిగింది
8. గర్భిణీ మహిళలకు వైద్య సేవలు నిర్వహించడానికి 4 లక్షల రూపాయలతో నాలుగు ఎన్ఎస్టి మిషన్స్ మంజూరు చేయడం జరిగింది
9. ప్రసూతి ఆసుపత్రి ఆవరణంలో వ్యర్థాలను ఉంచుటకు మునిసిపాలిటీ నిధుల ద్వారా డంపింగ్ యార్డ్ నిర్మాణం కొరకు తెలపడం జరిగింది.
10. ప్రసూతి ఆసుపత్రి నందు బెడ్ షీట్స్ మరియు రోగులు యొక్క వస్త్రాలు శుభ్రపరచుట కొరకు 10 లక్షల రూపాయలతో లాండ్రీ మిషన్ మంజూరు చేయడం జరిగింది.
11. ప్రసూతి ఆసుపత్రి ఆవరణంలో రోగుల సహాయకులు ప్రతిరోజు తిరుమల తిరుపతి దేవస్థానం మరియు దాతలు ఉచిత అన్నదానాలు నిర్వహిస్తుంటారు. ఎండా వానా సమయంలో ఆహారాన్ని స్వీకరించడానికి మరియు వడ్డించడానికి ఇబ్బంది



కలుగుతుందనే ఉద్దేశంతో 7. 75 లక్షలతో శాశ్వత షెడ్డు నిర్మాణం కొరకు మంజూరు చేయడం జరిగింది

12. ప్రసూతి ఆసుపత్రి ఆవరణంలో రోడ్డుకి ఇరువైపులా ఐరన్ రైలింగ్( గేట్లు) ఏర్పాటు కొరకు 10 లక్షలు మంజూరు చేయడం జరిగింది.
13. 25 వీల్ చైర్లు మరియు 10 స్ట్రేచేర్స్ కొనుగోలుకు నాలుగు లక్షలు మంజూరు చేయడం

జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ గారు మరియు శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు గారు మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసం పై నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలియజేశారు.

## రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణులంతా టిడిపి ప్రభుత్వం వైపే...

**. పార్టీ కోసం కష్టపడితే పదవులు వాటంత అవే వస్తాయి..- ఊపిరి ఉన్నంతవరకు చంద్రబాబు తోనే ఉంటాము...**

**ఉచిత విద్యుత్ 400 యూనిట్లకు పెంచేలా కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లతా..**

**టిడిపి రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు వైద్యం శాంతారామ్..**

తిరుపతి, అక్టోబర్ 15:

రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణులంతా తెలుగుదేశం ప్రభుత్వం వైపే ఉన్నారని రాష్ట్ర రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు వైద్యం శాంతారాం తెలిపారు. బుధవారం తిరుపతిలోని సిపిఎం కార్యాలయంలో రాష్ట్ర టిడిపి నాయి బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశం అధ్యక్షులు వైద్యం శాంతారాం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వైద్యం శాంతారాం మాట్లాడుతూ రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణులంతా ఐక్యంగా పోరాడితే ఎలాంటి సమస్యనైనా పరిష్కరించుకోవచ్చునని చెప్పారు. ఈసారి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ లో నాయి బ్రాహ్మణులకు ఐదు మందికి చోటు కల్పించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. మన నాయి బ్రాహ్మణ కులంలో ఎవరైనా కష్టంలో ఉంటే ఆదుకుంటామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో కమ్యూనిటీ భవనాల కోసం కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చొరవ చూపుతామన్నారు. సెలూన్ షాపులకు ఇప్పుడు ఇస్తున్న 200 యూనిట్లకు మించి మరో 200 యూనిట్లు కు పెంచేలా కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. తనకు పదవి ఉన్నా లేకపోయినా మన కుల అభివృద్ధి కోసం అహర్నిశలు పోరాడుతానని ఆయన పేర్కొన్నారు. గత ఐదేళ్ల జగన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వంలో నాయి బ్రాహ్మణులు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన



హామీలన్నిటిని ఇప్పటికే 90 శాతానికి పైగా నెరవేర్చిందని చెప్పారు. కూటమి ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు ఇచ్చిన హామీలన్నిటిని నెరవేరుస్తూ నెరవేరుస్తున్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశమేనని చెప్పారు. దేవాలయాలలో పనిచేస్తున్న పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు 20000 నుండి 25 వేలకు పెంచిన ఘనత తో పాటు సెలూన్ షాపులకు 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇప్పటివరకు ఇస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1200 దేవాలయాలలో నాయి బ్రాహ్మణులకు పాలక మండలి లలో చోటు కల్పించడం జరిగిందన్నారు. బ్రాహ్మణులకు ఇచ్చిన అన్య హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చేలా చూడటమే తన లక్ష్యం అని చెప్పారు. నాయి బ్రాహ్మణులకు ఇచ్చిన చాలావరకు హామీలన్నిటిని నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువనేత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణులంతా ప్రత్యేక ధన్యవాదాలు చెప్పుకుంటున్నామని తెలిపారు. ఈనెల 18వ తేదీన నాయి బ్రాహ్మణుల ఆరాధ్య దైవం అయిన ధన్వంతరి జయంతిని విజయవాడలో ఘనంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు టిటిడి పాలకమండలి సభ్యులు వైద్యం శాంతారాం తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర క్షవృత్తిదారుల సంఘం అధ్యక్షులు గంగులప్ప, వాసు, నటరాజ, హుస్సేన్, కళ్యాణకట్ట ఉద్యోగ సంఘం నేత ప్రసాద్ రాష్ట్రంలోని 26 జిల్లాలకు చెందిన నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, వివిధ హోదాలలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణ సంఘం నేతలు పాల్గొన్నారు.

## విశాఖ కేంద్రంగా గూగుల్ సేవలు..

## ఏపీకి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్.

## -ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



చిత్తూరు అక్టోబర్ 15 ( గరుడదాత్రి న్యూస్)ఏపీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారే బ్రాండ్ అంబాసిడర్ అని.. నాడు హైదరాబాదును సాఫ్ట్వేర్ రంగంలో ప్రపంచ స్థాయిలో నిలబెట్టారు.. నేడు ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంను ప్రపంచ స్థాయినగరంగానిలబెట్టేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. విశాఖపట్నంలో ఒక గిగావాట్ (జి డబల్యు) హైపర్స్కల్ డేటా సెంటర్ క్యాంపస్ ను అభివృద్ధి చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడంపై బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గూగుల్ రాకతో వైజాగ్ ఎఐ సిటీగా రూపాంతరం చెందుతుందన్నారు. రాష్ట్రానికి భారీ ఆదాయంతో పాటు యువతకు 1.88 లక్షల ఉద్యోగావకాశాలు వస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం చొరవతో, వైజాగ్ లో ఏర్పాటు చేస్తున్న ఏఐ సిటీకి దాదాపు 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుందని, ఆసియాలో గూగుల్ చేపట్టిన అతిపెద్ద ప్రాజెక్టులలో ఒకటిగా విశాఖపట్నంనిలుస్తుందన్నారు.

## జిల్లా ఆరోగ్య విస్తరణాధికారుల సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ గా వి ఉదయభాస్కర్



సోమల, అక్టోబర్ 15 ( గరుడదాత్రి న్యూస్ ):

బహుళార్థ సాధక ఆరోగ్య విస్తరణాధికారుల సంఘం ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా ఆరోగ్య విస్తరణాధికారుల సంఘం జిల్లా ఎన్నికలను రాష్ట్ర అధ్యక్షులు వి. శివయ్య అధ్యక్షతన, ఎలక్షన్ అధికారి కేసి జయశంకర్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. నామినేషన్ స్వీకరణ అనంతరం ఇనాని మస్కా క్రింది జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి జిల్లా అధ్యక్షులుగా కె భోగేశ్వర పిళ్లై, పెద్ద ఉప్పరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి జిల్లా విస్తరణాధికారుల అసోసియేట్ ప్రెసిడెంట్ గా వి ఉదయభాస్కర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాదిరెడ్డిపల్లి నుండి జిల్లా సెక్రటరీగా జి మునీంద్ర రాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయము నుండి జిల్లా కోశాధికారిగా జి మోహన్ శెట్టి, కుప్పం సబ్ యూనిట్ నుండి ఉపాధ్యక్షులుగా బి శ్రీనివాసులు రెడ్డి, నగరి సబ్ యూనిట్ నుండి ఎస్ శివముని, కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి జాయింట్ సెక్రటరీలుగా వి కృష్ణయ్య, తుంబ కుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి రమేష్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ఎం బృహస్పతి ఏకగ్రీవముగా ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ వి ఉదయ భాస్కర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు నమ్మకంతో తమపై బాధ్యతను అప్పగించారని, వారి నమ్మకాన్ని ఒమ్ము కానివ్వకుండా తన వంతు సేవలందిస్తానని అన్నారు.

## సుబ్రమణ్య స్వామి ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్క సహకరించాలి:

కార్వేటినగరం (గరుడ దాద్రి): కార్వేటినగరం లో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆలయ కమిటీ అధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్ అన్నారు. సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం నందు నూతన ఆలయ కమిటీ వారి పాలకమండలి ప్రధమ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అజెండా, ఆలయ అభివృద్ధికి కావలసినటువంటి వివిధ అవసరాలను గుర్తించడం వాటిని సాకారం చేసుకోవడానికి కావలసిన ప్రణాళికను సిద్ధం చేసుకోవడం జరిగింది. స్వామి వారి నిత్య కైకర్యాలకు సంబంధించిన మరియు ఆలయ దర్శన సమయాలను, అభిషేక సమయాలను నిర్ణయించడం అయినది. ఇక మీదట భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు అందించడం మరియు ఆలయాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే ఈ పాలకమండలి ప్రధాన ఉద్దేశం గా నిర్ణయించడమైనది. ప్రత్యేకంగా మంగళవారం స్వామివారి పూజకు మరియు షష్టి, కృతిక రోజుల్లో స్వామివారి పూజకు విశేషమైన ప్రాశస్తం ఉన్నది. కావున ఆసక్తి ఉన్నవారు ఆ రోజులలో స్వామివారికి ఉభయ దాతలుగా ఏర్పడి స్వామివారి సేవ చేసుకునే అవకాశాన్ని పొందాలనే ఆలోచన ఉన్నవారు, ఈ విధంగా మీ యొక్క సహాయ సహకారాలు ఆలయాభివృద్ధికి అందించాలని పాలకమండలి, భక్తులకు ఆహ్వానం ఇచ్చారు. ఈవో శ్రీ కృష్ణ నాయక్ మరియు సభ్యులు సెల్వి, తులసి, అమరావతి,గోవింద స్వామి, రాధాకృష్ణ యాదవ్, వినయ్ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కాణిపాకం శ్రీ స్వామి వారిని దర్శించుకున్న సత్తెనపల్లి ఎమ్మెల్యే

కాణిపాకం అక్టోబర్ 15 ( గరుడ ధాత్రి న్యూస్ ) :

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం

శ్రీ స్వామి వారిని దర్శించుకున్న సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ, స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, తదితరులు ఉన్నారు.



# గుడిపాలలో అట్టహాసంగా సూపర్ హిట్ విజయోత్సవ బహిరంగ సభ

## సూపర్ సిక్స్ తో సంక్షేమం...సూపర్ జీఎస్టీతో ధరల తగ్గింపు.

## కూటమి ప్రభుత్వం మహిళాభివృద్ధికి కట్టుబడి ఉంది- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపు

చిత్తూరు (గుడిపాల) అక్టోబర్ 15(గరుడ దాత్రి న్యూస్) రాష్ట్ర ప్రజలకు రాష్ట్రంలోని డబుల్ ఇంజన్ సర్కార్.. డబుల్ వరాలను ఇచ్చిందని, సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమ అందించగా... సూపర్ జీఎస్టీ తో ధరలు తగ్గించడం జరిగిందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. “సూపర్ సిక్స్ సూపర్ హిట్” “సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్” విజయోత్సవ బహిరంగ సభ గుడిపాల మండలంలో బుధవారం అట్టహాసంగా జరిగింది. వేలాదిగా తరలివచ్చిన మహిళలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో బహిరంగ సభ కిక్కిరిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ... ప్రధానమంత్రి జీఎస్టీ శ్లాబులు తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ దేశంలోనే మొదటిసారిగా అసెంబ్లీగా ప్రవేశపెట్టి అభినందించిన రాష్ట్రంఆంధ్రప్రదేశ్,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని చెప్పారు. జీఎస్టీ శ్లాబుల తగ్గింపు వల్ల రాష్ట్రానికి సుమారు 8 వేల కోట్ల నష్టం వచ్చినా.. ఆ డబ్బంతా ప్రజల వద్దకే వెళుతుందని.. ఇది కూడా ఒక సంక్షేమపథకమేనని ముఖ్యమంత్రి చెప్పారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం అన్ని ధరలు పెంచి ఉచితాల పేరుతో కాలక్షేపం చేసిందని.. కానీ కూటమి ప్రభుత్వం అన్ని రకాల వస్తువుల పైన పన్నులు తగ్గించి ప్రజలకు లాభం చేకూర్చిందన్నారు.రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలు మహిళలకు ఉపయోగకరంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఇప్పటికే తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు, మెగా డీఎస్సీ, అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆటో డ్రైవర్లకు సాయం అందించామని.. దేశంలో ఎక్కడా లేనివిధంగా తోతాపురి మామిడి కిలోకి రూ.4 రాయితీ సొమ్ములను రెండు రోజుల క్రితం రైతుల ఖాతాలో జమ చేసినట్లు చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్ర ప్రజలకు సంక్షేమం.. అభివృద్ధి.. రెండు అందుతున్నాయని.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకే 50 శాతం స్థానాలు ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలంతా కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.

**ఘనంగా ప్రమాణ స్వీకారాలు.**

కార్యక్రమంలో భాగంగా గుడిపాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం త్రీ మెన్ కమిటీ చైర్మన్ గా ప్రతాప్ నాయుడు, సభ్యులుగా హరి, సెల్వి గురునాధం లు ప్రమాణ స్వీకారం చేశారు.గుడిపాల మండలం తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. మండల పార్టీ అధ్యక్షులుగా సుబ్బానాయుడు,ఉపాధ్యక్షుడిగా ధన సింగ్, ప్రధాన కార్యదర్శిగా బాలసుబ్రమణ్యం యాదవ్, ఇతర సభ్యులు, అనుబంధ కమిటీలు ప్రమాణ స్వీకారం చేశారు.సమావేశంలో చిత్తూరు తెదేపా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు సి ఆర్ రాజన్, మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, గుడిపాల మండల పార్టీ అధ్యక్షులు సుబ్బానాయుడు, ఉపాధ్యక్షులు ధన సింగ్, కమిటీ చైర్మన్ ప్రతాప్ నాయుడు తదితరులు ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనులనుప్రజలకువివరించారుకార్యక్రమంలో భాగంగా సింగల్ విండో త్రీ మాన్ కమిటీ సభ్యులు , తెదేపా నూతన కార్యవర్గ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ను గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, సురేంద్ర కుమార్, బాలాజీ నాయుడు, వెంకటేష్ యాదవ్, లీలావతి, రాజేశ్వరి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు రూప్ కుమార్, భాజపా అధ్యక్షులు రమాదేవి, గుడిపాల నాయకులు దీపశ్రీ అనిల్, సుమతి, నాగరాజు యాదవ్, పీటర్, బాలాజీ నాయుడు, శరత్, రంగారెడ్డి, రవినాయుడు, గోపి, విక్టోరియా, ఉదయ, లలిత, చిత్తూరు నగర తెదేపా కమిటీ నాయకులు, గుడిపాల మండలం కమిటీ నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య -ఎమ్మెల్యే గురజాల

### . నరహరి పేట జడ్పీ ఉన్నత పాఠశాల నందు సొంత నిధులతో నిర్మించిన ప్రార్థనా షెడ్డు ప్రారంభం

గుడిపాల... ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు బుధవారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల నందు సొంత నిధులతో నిర్మించిన ప్రార్థన షెడ్డును తన కుటుంబ సభ్యులు నాయకులతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తాను పుట్టిన మండలం తన తండ్రి విద్యను అభ్యసించిన పాఠశాలకు అభివృద్ధికి తోడ్పాటు అందించడం సంతోషకరంగా ఉందని ఆయన తెలిపారు కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖకు అత్యధిక ప్రాముఖ్యతను కల్పించడం జరిగిందని పాఠశాలల్లో అత్యున్నత ప్రమాణాలు కలిగిన విద్యను విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అత్యధికంగా కృషి చేయడం జరుగుతుంది అని తెలిపారు అనంతరం పాఠశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన భౌతిక రసాయన శాస్త్ర ప్రయోగశాలను ఎమ్మెల్యే ప్రారంభించారు అంతకుముందు మండల కేంద్రం నందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కార్యక్రమంలో ఎమ్మెల్యే తండ్రి చెన్నకేశవ నాయుడు తల్లి రజని సోదరుడు గురజాల జీవన్ మేయర్ అముద చూడ చైర్మన్ హేమలత చిత్తూరు పార్లమెంటు అధ్యక్షుడు సిఆర్ రాజన్ మాజీ ఎమ్మెల్సీ దొరబాబు మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్ డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి ఎంపీడీవో శిరీష



మండల పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు మాజీ ఎంపీపీ అనిల్ కుమార్ మాజీ జెడ్పిటిసి సుమతి మురళి పాఠశాల హెచ్ఎం దూర్వాసులు ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు(

# అట్టహాసంగా సూపర్ సిక్స్ సూపర్ జిఎస్టి విజయోత్సవ బహిరంగ సభ...

**. ఘనంగా సింగల్ విండో త్రి మెన్ కమిటీ మండల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం**

గుడిపాల.. సూపర్ సిక్స్ సూపర్ హిట్ సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమ బహిరంగ సభను బుధవారం మండల కేంద్రంలో వేలాదిగా తరలివచ్చిన మహిళలు పార్టీ కార్యకర్తల నడుమ అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలన అందించగా సూపర్ జీఎస్టీతో ధరలు తగ్గించడం జరిగిందని ఆయన తెలిపారు రాష్ట్ర ప్రధాని జిఎస్టి స్లాబ్ లో తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ దేశంలోని మొదటిసారిగా అసెంబ్లీలో ప్రవేశపెట్టి సూపర్ జిఎస్టి విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని తెలిపారు గత ప్రభుత్వం అన్ని ధరలు పెంచి ఉచితల పేరుతో కాలక్షేపం చేసిందని అయితే కూటమి ప్రభుత్వం పన్నులు తగ్గించి ప్రజలకు లాభం చేకూర్చిందన్నారు అదేవిధంగా సూపర్ సిక్స్ హామీలో భాగంగా ఇప్పటికే తల్లికి వందనం ఉచిత గ్యాస్ సిలిండర్ మహిళలకు ఉచిత బస్సు ఆటో డ్రైవర్లకు సాయం ఈ విధంగా ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరిగిందని తెలిపారు నారా చంద్రబాబు నాయుడు సారాద్యంలో రాష్ట్ర ప్రజలకు సంక్షేమ అభివృద్ధి రెండు అందుతున్నాయని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరుగుతుందని కావున మహిళలంతా కూడా కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు అనంతరం కార్యక్రమంలో భాగంగా గుడిపాల మండల పార్టీ అధ్యక్షుడుగా సుబ్రహ్మణ్యం నాయుడు ఉపాధ్యక్షుడిగా ధన సింగ్ ప్రధాన కార్యదర్శిగా బాలసుబ్రమణ్యం ఇతర సభ్యులు అనుబంధ కమిటీలు ప్రమాణ స్వీకారం చేశారు సింగల్ విండో చైర్మన్ గా ప్రతాప్ నాయుడు సభ్యులుగా హరి సెల్విగురునాథం ఎమ్మెల్యే సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు సిఆర్ రాజన్ మేయర్ అముద చూడ చైర్మన్ హేమలత మాజీ



ఎమ్మెల్సీ దొరబాబు మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు వైవి రాజేశ్వరి మండల పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు ఎంపీడీవో శిరీష నాయకులు దీప శ్రీ అనిల్ కుమార్ సుమతి మురళి హేమాద్రి నాయుడు పీటర్ తుమ్మల లలిత మరియు అధిక సంఖ్యలో మహిళలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ఫోటో రైట్ అప్... గుడిపాల01.. ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ నూతనంగా పదవి చేపట్టిన నాయకులను సన్మానిస్తున్న దృశ్యం

# అంతర్జాతీయ ఇంటర్నెట్ గేట్ వేగా ఏ.పీ..

### విశాఖ కేంద్రంగా గూగుల్ సేవలు...-వికసిత్ భారత్ దిశగా అడుగులు..

### ఆవిష్కరణల రారాజు ఏపీ సీఎం చంద్రబాబు-ఏఐ హబ్ సాధకులు రాష్ట్ర మంత్రి నారా లోకేష్

### దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వనున్న గూగుల్ రాక-చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు...

### ఏ.పీ. గూగుల్ మధ్య ఒప్పందం చారిత్రాత్మకమైనదన్న

చిత్తూరు (15-10-25)
విశాఖపట్టణంలో గూగుల్ అతి పెద్ద భారీ ఏఐ హబ్ ను ఏర్పాటు చేయడం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ కీలకమైన అంతర్జాతీయ ఇంటర్నెట్ గేట్ వేగా రూపాంతం చెందనుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. అంతేకాకుండా గూగుల్ సేవలకు విశాఖ కేంద్రంగా మారునుందని చెప్పారు. దీంతో దేశం వికసిత్ భారత్ దిశగా అడుగులు వేయనుందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఏపీని ప్రపంచ చిత్రపటంలో నిలపడంతో పాటు, సంస్కరణల రారాజుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీర్తి గడించారని ఆయన తెలియజేశారు. ఆంధ్ర ప్రదేశ్ కు గూగుల్ ను తీసుకొచ్చి డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ దిశగా



# బంగారుపాళ్యంలో సూపర్ జిఎస్టి - సూపర్ సేవింగ్ ర్యాలీలో పాల్గొన్న పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్..

బంగారుపాళ్యం గరుడ దాత్రి న్యూస్ అక్టోబర్ 15
పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండల కేంద్రంలో బుధవారం సూపర్ %+ూ% - సూపర్ సేవింగ్స్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన పూతలపట్టు శాసనసభ్యులు డా.కలికిరి మురళీమోహన్ బంగారుపాళ్యం మండల కేంద్రంలో జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు, మహిళలు, ప్రజలు, అధికారులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భాగంగా కిరాణా దుకాణాలు, వస్త్రా దుకాణాల వద్ద జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలను దుకాణదారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ. జీఎస్టీ స్లాబులు తగ్గించడం వల్ల వివిధ వర్గాల ప్రజలకు లబ్ధిపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సామాన్యులకు ఉపయోగపడేలా కేంద్రం జీఎస్టీని తగ్గించిందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, గంగాధర నెల్లూరు పరిశీలకులు ఎన్.పి.జయప్రకాష్ నాయుడు, బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి.ధరణీ నాయుడు, జిఎస్టి అధికారులు మ్.జితేంద్ర బాబు,వి.ఉమాపతీ నోడల్ ఆఫీసర్స్ జి స్ టీ ఓ అండ్ ఈ.వివేక్, జిఎస్టి డిపార్ట్మెంట్. టిడిపి నాయకులు జనసేన, బిజెపి, నాయకులు పాల్గొన్నారు



# అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

సదుం గరుడ దాత్రి అక్టోబర్ 15
మండల పరిధిలో ఒక మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చిందని ఏఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.పోలీసుల కథనం మేరకు సదుం గ్రామపంచాయతీ కొత్తపల్లెకు చెందిన విజయ (45) భర్త చంద్రేశఖర్ గల్ఫ్ లో ఉంటున్నాడు. ఆమె పీలేరులోని ఓప్రైవేటు ఆసుపత్రిలో పని చేస్తోంది. గత మంగళవారం ఉదయం విధుల కోసం వెళ్తున్నట్లు బయలుదేరి ఇంటికి తిరిగి రాలేదు. 15న ఉదయం విజయ మృతదేహాన్ని పుట్టావారిపల్లె బస్టాప్ సమీపంలో వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లే దారిలో గుర్తించిన కొందరు ఆమె కుమారులకు సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పీలేరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆమె కుమారుడు సాయికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ ఐ సత్యనారాయణ తెలిపారు.



# టిడిపి నాయకులు సమక్షంలో సొసైటీ అధ్యక్షులు పొన్నూరు రామ కృష్ణయ్య బర్త్ డే..



మనుబోలు. 15.10.2025.(గరుడ దాత్రి ) టిడిపి నాయకులు సమక్షంలో బుధవారం సాయంత్రం సొసైటీ అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య బర్డే నిర్వహించారు. మండల కేంద్రమైన మనుబోలు కోదండరాంపురం సొసైటీ కార్యాలయం వద్ద బర్డే కేక్ కట్ చేసి సీనియర్ నేత పొన్నూరు రామకృష్ణ నాయక్ కేక్ తినిపించి శుభాకాంక్షలు చెప్పారు. ఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి ముందుగా కేక్ తినిపించారు. సర్వేపల్లి తెలుగు యువత అధ్యక్షులు శివుడు రాజా గౌడ్. టిడిపి టౌన్ అధ్యక్షులు సాని వెంకటరమణయ్య ఆధ్వర్యంలో ఈ బర్త్ డే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇంచార్జ్ ఉడత విజయ్. విద్యా కమిటీ చైర్మన్ బండి కట్టు రవి. కట్టువపల్లి టిడిపినేత ఎంత్రపలిమహేంద్ర( చిన్నా) జనసేన నాయకుడు.పి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ బహిరంగ సభను జయప్రదం చేయండి: -ఎమ్మెల్యే ఇంటూరి











కందుకూరు, :
గురువారం కర్నూలులో జరగనున్న “సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్” బహిరంగ సభను విజయవంతం చేయాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పాల్గొననున్నారని తెలిపారు.బుధవారం ఉదయం మంత్రాలయం నియోజకవర్గంలో కూటమి నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు , ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎన్. రాఘవేందర్ రెడ్డి, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, డీసీఎంఎస్ చైర్మన్ మరియు మంత్రాలయం నియోజకవర్గ పరిశీలకుడు నెట్టు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న “సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్” నిర్ణయం చారిత్రాత్మకమని అన్నారు. ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలితాలు అందేలా, వారి కొనుగోలు శక్తి పెరుగేలా ఈ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు.గతంలో ఉన్న నాలుగు రకాల జీఎస్టీ స్లాబ్‌లను కేవలం రెండు స్లాబ్‌లుగా తగ్గించడం ద్వారా సాధారణ ప్రజలకు ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ఈ జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతి కుటుంబానికి నెలకు రూ.5,000 నుండి రూ.10,000 వరకు ఆదా అవుతుందని, ఇది పేద కుటుంబాలకు ఒక పెద్ద ఊరట అని అభిప్రాయపడ్డారు.మంత్రాలయం నియోజకవర్గం నుంచి సభకు హాజరయ్యేందుకు 130 బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి మరియు మంత్రివర్యులు నారా లోకేష్ కి ఘన స్వాగతం పలకాలని, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున సభకు తరలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేలు ఇంటూరి నాగేశ్వరరావుకి కాల్వ శ్రీనివాసులుకి మంత్రాలయం కూటమి నాయకులు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు...



## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

కందుకూరు,
కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతిని పురస్కరించుకుని కందుకూరు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో వేడుకలను పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో పుట్టి, దేశం గర్వించదగిన శాస్త్రవేత్తగా ఎదిగి, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా విశ్వప్రసిద్ధి పొందిన కలాం ప్రతి భారతీయుడికి ఆదర్శమని అన్నారు. రాష్ట్రపతిగా ఉన్న సమయంలో తన నిరాడంబరత, విజ్ఞానంతో దేశానికి వన్నె తెచ్చారని పేర్కొన్నారు.కలాం ప్రసంగాలు యువతలో అపారమైన స్ఫూర్తి నింపాయని, ఆయన చూపిన మార్గం నేటి తరాలకు దిశానిర్దేశకమని తెలిపారు.ఆయన పుట్టినరోజును ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకోవడం భారతదేశానికి గర్వకారణమని, దేశసేవలో కలాం పాత్ర చిరస్మరణీయమని టీడీపీ నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ బాషా, పార్టీ నాయకులు షేక్ రఫీ, షేక్ సలాం, అల్లం వెంకటేశ్వర్లు, బెజవాడ ప్రసాద్, షేక్ మున్నా, షేక్ ఖాదర్ బాషా, షేక్ వలి, నాయిబ్ రసూల్, షేక్ ఖలీల్, సలీం, చుండూరి శీను, కొత్తూరు వెంకట సుధాకర్, కారసాల బ్రహ్మనాయుడు, ద్రాక్షాయని మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

## ప్రకృతి వ్యవసాయంలో బహుళ పంటల సాగుపై శిక్షణ





గుడ్లూరు,
బుధవారం గుడ్లూరు మండల%శీ% పొట్లూరు రైతు సేవా కేంద్రం పరిధిలోని పాజర్ల గ్రామంలో ఆత్మ ప్రకాశం వారి సౌజన్యంతో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన ప్రకృతి వ్యవసాయంలో బహుళ పంటల సాగు పై రైతులకు శిక్షణా కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ మాట్లాడుతూ రైతులందరూ తమ పొలములో ప్రకృతి వ్యవసాయం చేసి పండించిన ధాన్యాన్ని, కూరగాయలను వినియోగించి ఆరోగ్యాన్ని కాపాడుకోవలసినదిగా వివరించారు ఆత్మ ఎటిఎం వీరాంజనేయ కేశవ మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి కాషాయాల అయినటువంటి జీవామృతం, ఘన జీవామృతం, పంచగవ్య ద్రావణం లాంటి కషాయాలను వాడి పెట్టుబడి తగ్గించి నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను పండించి ఆదాయాన్ని పొందవలసినదిగా వివరించారు. యూనిట్ ఇంచార్జీ రేవతి మాట్లాడుతూ జీవామృతం మరియు కాషాయాల తయారీ విధాన్ని ప్రత్యక్షంగా చేసి చూపించి వాడే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమములో ఐ సి ఆర్ పి లు పి. వీర రాఘవ, లలిత మరియు రైతులు పాల్గొన్నారు

## కలాం మీ సేవలకు సలాం



కందుకూరు, :
భారతరత్న, ప్రపంచ ప్రఖ్యాత క్షిపణి శాస్త్రవేత్త , ఆచార్యులు ,రచయిత, దివంగత రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బుధవారం స్థానిక టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న కలం విగ్రహానికి ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కలాం జయంతిని ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకోవడం ము దా వహము అన్నారు. ఉన్న స్థితి నుండి అత్యున్నత స్థితికి ఎదిగిన ఏపీజే అబ్దుల్ కలాం జీవితం నేటి విద్యార్థి లోకానికి ఆదర్శం కావాలని ఆయన ఆకాంక్షించారు. వ్యక్తి నిరుపమాన స్థానంలో నిలబడాలంటే, క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని కలాం జీవితం తెలియజేస్తుందన్నారు.కందుకూరు ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, ఉపాధ్యక్షులు ఈఎం నయా ముల్లా ఆధ్వర్యంలో బుధవారం భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి జయంతి సందర్భంగా టిఆర్ఆర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను వి. సుచరిత, టి. సాత్విక, సిహెచ్. అఖిల శ్రీ కైవసం చేసుకున్నారు. వీరికి మెమొంటోలు, సర్టిఫికెట్లను ప్రిన్సిపల్ నాగూర్ వలి గారు అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఎస్సై షేక్ షబ్బీర్ అహ్మద్ ,ఏపీఆర్టీసీ విశ్రాంత ప్రిన్సిపల్ ఆకుల శ్రీను, ఎస్బిఐ రిటైర్డ్ మేనేజర్ కటకం మధుసూదన్ రావు, ఆర్టీసీ ఉద్యోగులు షేక్ రహమతుల్లా, ఎం. సాలార్ బేగ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తర్లుపాడు మండలం జగన్నాథపురం ప్రాథమిక పాఠశాలలో అబ్దుల్ కలాం గారి జయంతి వేడుకలు





తర్లుపాడు
తర్లుపాడు మండలం జగన్నాథపురం ప్రాథమిక పాఠశాలలో అబ్దుల్ కలాం గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తర్లుపాడు మండలం విద్యాశాఖ అధికారి శ్రీమతి దేవరకొండ సుజాత పాల్గొని ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు జగన్ బాబు మాట్లాడుతూ ఈరోజు భారత 11వ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం గారి జయంతి. ఆయన పూర్తి పేరు అవుల్ పకీర్ జైనలుబ్దిన్ అబ్దుల్ కలాం. ఈయన అక్టోబర్ 15, 1931 వ సంవత్సరం తమిళనాడులోని రామేశ్వరంలో పుట్టి పెరిగాడు. తిరుచిరాపల్లి లోని సెయింట్ జోసెఫ్ కళాశాలలో భౌతిక శాస్త్రం అభ్యసించాడు. చెన్నైలోని మద్రాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నుంచి ఏరోస్పేస్ ఇంజనీరింగ్ పట్టా పొందాడు. భారత రాష్ట్రపతి పదవీకి ముందు రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ లో ఏరో స్పేస్ ఇంజనీర్ గా పని చేశాడు. భారతదేశపు మిస్సైల్ మెన్ గా పేరుగాంచాడు. అబ్దుల్ కలాం ముఖ్యంగా బాలిస్టిక్ క్షిపణి ప్రయోగ వాహన సాంకేతికత అభివృద్ధికి కృషి చేశాడు. 1998లో భారత దేశ అణు పరీక్షలలో కీలకమైన సాంకేతికత, రాజకీయ పాత్ర పోషించాడు.1960 లో కలాం డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ వారి ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఎస్టాబ్లిష్మెంట లో శాస్త్రవేత్తగా చేరాడు. కలాం భారత సైన్యం కోసం ఒక చిన్న హెలికాప్టర్ చేయడం ద్వారా తన వృత్తిని ప్రారంభించాడు. 1969లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థలోఇస్రో లో చేరి, ఇస్రో మొట్టమొదటి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం తయారీలో పనిచేశాడు.1980 జూలైలో ఈ వాహనం రోహిణి ఉపగ్రహాన్ని భూమి దగ్గర కక్షలో విజయవంతంగా చేర్చింది. పరీక్ష విజయం తర్వాత తనను కలవాల్సిందిగా ఇందిరా గాంధీ సతీష్ దావన్ను పిలిచినప్పుడు ఆయనతోపాటు వెళ్లిన వారిలో అబ్దుల్ కలాం కూడా ఒకడు.1992 జులై నుండి 1999 డిసెంబర్ వరకు ప్రధానమంత్రి శాస్త్రీయ సలహాదారుడుగా, డిఆర్డిఓ ముఖ్య కార్యదర్శిగా పనిచేశాడు. 1998లో హృద్రోగ వైద్య నిపుణుడైన డాక్టర్ సోమరాజుతో కలిసి సంయుక్తంగా ఒక స్టంట్ ను అభివృద్ధి చేశారు. దీనిని కలాం -రాజు స్టెంట్ అని అంటారు. కలాం 2002 నుంచి 2007 వరకు భారత రాష్ట్రపతిగా తన సేవలను అందించాడు.కలాం ఎప్పుడు ప్రజల వ్యక్తిగా మెలిగాడు, ప్రజలు కూడా కలామ్ ని ఆదరించారు. భారతరత్న పొందిన రాష్ట్రపతులలో కలాం మూడోవాడు. 2015 జూలై 27 తేదీన షిల్లాంగ్ లోని ఐఐఎంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న కలామ్ హఠాత్తుగా ప్రసంగం మధ్యలో కుప్పకూలిపోయాడు. ఆ తర్వాత 45 నిమిషాల వ్యవధిలోనే కలాం కన్నుమూశాడు. ఇలా ఆయన జీవన విధానం గురించి, భారతదేశ కోసం ఆయన చేసిన సేవలు గురించి విద్యార్థులకు వివరించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఎం అనూష మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో సీపీఆర్ అవగాహనా కార్యక్రమం

కావలి,
కార్డియోపల్మోనరీ రిససిటేషన్ (సీపీఆర్) అనేది ఛాతీ కుదింపులు మరియు రెస్క్యూ శ్వాసలతో కూడిన అత్యవసర ప్రక్రియ అని ఇది కార్డియాక్ అరెస్ట్‌కు ప్రాణాలను కాపాడే చర్య అని జిల్లా రెడ్ క్రాస్ ఫీల్డ్ ఆఫీసర్ సుందరరాజు పేర్కొన్నారు. సీపీఆర్ అవగాహనా వారోత్సవాల సందర్భంగా బుధవారం రుద్రకోట గ్రామంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సీపీఆర్ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ సుశాల్ కుమార్ ప్రియ, వివిధ శాఖల విభాగాధిపతులు శ్రీనివాసులు రెడ్డి , సుబ్బన్న, టి కృష్ణయ్య, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. వారికి సుందరరాజు ఏ పరిస్థితులలో సీపీఆర్ చేయాలో, ఎలాచేయాలో వివరించి, వారికి శిక్షణ ఇచ్చారు. జూనియర్ రెడ్ క్రాస్ బాధ్యులు బెజవాడ ప్రసన్న కుమార్, జి హరనాథ్, విశ్రాంత యంఈఓ కల్లయ్య తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



## శ్రీ సాయి హైస్కూల్ విద్యార్థులకు బాల్యవివాహాలు గురించి అవగాహన కార్యక్రమం. -సి డి పి ఓ మాధవిలత



ఉలవపాడు, అక్టోబర్ :-15
శ్రీ సాయి హైస్కూల్ నందు విద్యార్థులకు బాల్య వివాహాలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మాట్లాడుతూ పోషక విలువలు గురించి , మంచి స్పర్శ మరియు చెడు స్పర్శ, ఓబి సిటీ, పర్సనల్ హై జంక్. గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మాధవి లత, సూపర్వైజర్ రమాదేవి. అంగన్వాడి టీచర్లు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కి చెందిన ఇరువురు కుటుంబ సభ్యులను పరామర్శించిన.... అళహరి సుధాకర్





కావలి,
జనసేన పార్టీ మత్యకార విభాగ రాష్ట్ర కార్యదర్శి కోడింగారి శ్రీను, వారి అమ్మ కి హార్ట్ ఆపరేషన్ జరిగింది వారిని మరియు జనసైనికుడు గోళ్ళ సురేష్ , బైక్ ఆక్సిడెంట్ జరిగి తలకి తీవ్ర గాయమై ఈ మధ్యే ఆపరేషన్ చేయించుకొని క్షేమంగా ఇంటికి వచ్చిన సందర్భంగా వీరు ఇరువురిని జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇంచార్జి శ్రీ అళహరి సుధాకర్ నాయకులు సుధీర్, రుషికేష్,అగస్టిన్,ఆది తదితర నాయకులతో కలిసివారి ఇంటికి వెళ్ళిపరామర్శించి యోగక్షేమాలు తెలుసుకొని వారికి ధైర్యం చెప్పడం జరిగింది.

## మ్యాజిక్ బస్ ఆధ్వర్యంలో చేతుల పరిశుభ్రత దినోత్సవం.









కడియం అమరావతి జ్యోతి
ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక వీరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మ్యాజిక్ బస్ వారి ఆధ్వర్యంలోబుధవారం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎన్.పి.కె విశ్వనాధం మాట్లాడుతూ ఆహారం తినే ముందు ఆహారం తిన్న తరువాత చేతులు పరిశుభ్రంగా కడుక్కోవడం వలన వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చన్నారు. అనంతరం మ్యాజిక్ బస్ యూత్ మెంటర్ పి. మాధురి హాండ్ వాష్ తో చేతులు శుభ్రం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా మాధురి మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలు గా మ్యాజిక్ బస్ ఆర్గనైజేషన్ (ముంబాయి) తరపున పాఠశాలలో పనిచేస్తున్నానని, ప్రతిరోజు విద్యార్థులకు న్యూట్రిషన్ మరియు ఫిట్నెస్ పై వివరించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు సోప్స్, స్నాక్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GURAM ASHOK KUMAR, Printed at M/s. Aruna Printers, H.NO. 20-4-34/G 1, Kothapalli, TIRUPATHI, Chittoor District, Andhra Pradesh and Published from H. No. 1-86, Vembakam Village, Nagalapuram Mandalam-517 589, Chittoor District, AndhraPradesh. RNI : APTEL/2021/80255umar, RNI Title code No.APTEL15879, Phone No. 9704019532, email id : ashokngp.ap@gmail.com.